ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

గురువారం 18, జనవరి 2024 | 16 పేజీలు

ఆరోగ్య కేంద్రాల్లో మంత్రి పొంగులేటి ఆకస్మిక తనిఖీలు

వైద్యుల గైర్హాజరుపై ఆగ్రహం

2వ పేజీలో...

బరితెగింపు

ఆంధ్రా టూ తెలంగాణ క్యూ కట్టిన అక్రమ ఇసుక లారీలు

- గేట్లు తెరిచిన తెలంగాణ అధికారులు
- తెలంగాణ ఖజానాకు భారీ గండి
- చోద్యం చూస్తున్న మైనింగ్ శాఖ
- మామూళ్ళ మత్తులో అధికార యంత్రాంగం
- ప్రశ్నించే వారికి నోట్లతో సమాధానం ?

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం కేంద్రంగా ఇసుక మాఫియా బరితెగించి రాత్రింపగళ్ళు తేడా లేకుండా భారీ వాహనాలతో యద్ధేశ్చగా అక్రమ ఇసుక రవాణా నిర్వహిస్తుంది. భద్రాచలం శివారు ప్రాంతమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎటపాక మండలంలోని గుండాల ఇసుక ర్యాంపు నుండి ఎటువంటి అనుమతులు లేకుండా వందలాది లారీలు, ట్రాక్టర్‌లు భారీ యంత్రాలతో లోడింగ్ చేసి యద్ధేశ్చగా తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన భద్రాచలం మీదుగా ప్రవేశించి ఖమ్మం, హైద్రాబాద్ వంటి మహా నగరాలకు నకిలీ పత్రాలతో అక్రమ ఇసుక తరలిపోతున్నా కళ్ళుండి చూడలేని కబోధ్ధుల్లో మైనింగ్, రవాణా, పోలీసు, రెవెన్యూ శాఖలు ప్రవర్తిస్తున్నాయని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి.

2 లో..

దద్దరిల్లిన.. దండకారణ్యం

- పామేడులో హోరెత్తిన తుపాకీల మోత
- మూడు బేస్ క్యాంపులపై మావోయిస్టుల ముప్పేట దాడి
- రాకేట్ లాంఛర్‌లతో బాంబుల వర్షం
- ధీటుగా ఎదుర్కొన్న భద్రతా బలగాలు
- 9 మంది సీఆర్పీఎఫ్ జవాన్‌లకు గాయాలు
- ఎవరిని అనుమతించవద్దని పోలీసు అధికారుల ఆదేశాలు
- మీడియాపై కూడా ఆంక్షలు

చర్ల, ప్రభాతవార్త : తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లోని సరిహద్దు ప్రాంతమైన పామేడు పోలీసు స్టేషన్ పరిధిలోని ధర్మారంలోని చింతవాగు పక్కన నూతనంగా నిర్మిస్తున్న బేస్ క్యాంపుకు వ్యతిరేకంగా మావోయిస్టులు మంగళవారం రాత్రి రాకేట్ లాంచర్‌లతో విరుచుకుపడ్డారు. చింతవాగు సమీపంలో ఉన్న బేస్ క్యాంపుపై పామేడు పోలీసు స్టేషన్‌పై (మూడు క్యాంపులపై) మావోయిస్టులు ఏకకాలంలో ముప్పేట దాడికి దిగారు. సాయంత్రం 7 గంటలకు కాల్పులకు తెగబడ్డ మావోయిస్టులు తెల్లవారుజామున ఐదు గంటల వరకు కాల్పులు జరిపారు. ఈ కాల్పులతో

2 లో..

2 లో...

ప్రేక్షకుల కళ్ళల్లో కారం

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం పవిత్రపుణ్యక్షేత్రం కావడంతో నిత్యం వందలాది మంది భక్తులు విచ్చేస్తుంటారు. అదేవిధంగా పర్యాటక కేంద్రంగాను గుర్తింపు పొందడంతో అనేకమంది యాత్రికులు భద్రాచలం పర్యటనకు మక్కువ చూపిస్తుంటారు. ఈ నేపథ్యంలో సినీ వినోదం కూడా పొందుదామని నిర్ణయించుకుంటారు. వారితో పాటు స్థానికులు సైతం సినీ వినోదంపై ఆసక్తి కనపరుస్తుంటారు. వీరి వినోదాన్ని వ్యాపారంగా మలుచుకునేందుకు సినిమా థియేటర్‌ల నిర్వహకులు నిలువు దోపిడికి సైతం పాల్పడుతున్నారని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

- పేరుకే ఆన్‌లైన్ ... అంతా పక్కదారే
- టిక్కెట్ల విక్రయాల్లో నిర్వహకుల వింత జిమ్మిక్కులు
- సామాన్యుడికి దరి చేరని సినీ వినోదం
- కంపు కొడుతున్న మరుగుదొడ్లు ..
- పార్కింగ్ పేరుతో దోపిడి
- తనిఖీలు గాలికి వదిలేసిన ప్రభుత్వ యంత్రాంగం
- పట్టించుకోని ప్రభుత్వ పర్యవేక్షణ అధికారులు

నిలకడగా తమ్మినేని ఆరోగ్యం

ఖమ్మం, ప్రభాతవార్త

హైదరాబాద్ ఏఐజి హాస్పిటల్లో చికిత్స పొందుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం క్రమేపీ కోలుకుంటున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు ప్రకటించారు. తమ్మినేని ప్రాథమిక చికిత్సకు ఆశాజనకంగా స్పందిస్తున్నారని తెలిపారు. కొద్దిపాటి మందుల సాహాయంతోనే బీపీ కంట్రోల్‌లో ఉందని మాట్లాడిస్తుంటే స్పందిస్తున్నారని హెల్త్ బులెటిన్ లో పేర్కొన్నారు.

బరితెగింపు..

(మొదటి పేజీ తరువాయి..)

భద్రాచలానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉండే గుండాల ఇసుక ర్యాంపు వద్ద లభించే ఇసుక తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత నాణ్యమైనదిగా పేరుంది. అటువంటి నాణ్యత కలిగిన ఇసుకకు హైద్రాబాద్‌లో గిరాకీ ఎక్కువగా ఉండడంతో అక్రమార్కులు బరితెగించి నేరుగా గోదావరి గర్భంలోకి లారీలు దింపి భారీ యంత్రాలతో లోడింగ్ చేసి ఇటు తెలంగాణలోని హైద్రాబాద్, ఖమ్మం, అటు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు భద్రాచలం సరిహద్దు ప్రాంతాల నుండి వందలాది లారీలు తరలి పోతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై ఇసుక మాఫియాకు తెలంగాణ అధికారులు గేట్లు తెరిచారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక సాధారణ వ్యక్తి తన కుటుంబ రక్షణ కొరకు చిన్న పాటి ఇంటి నిర్మాణం కొరకు ఒక ట్రాక్టర్ ఇసుక తెచ్చుకోవడానికి ప్రయత్నిస్తే వెంట పడి వేధించి కేసులు నమోదు చేసి, అపరాధ రుసుము విధించే అధికారులు ఇంత యద్దేశ్చగా, బహిరంగంగా తెలంగాణ ప్రభుత్వ ఖజానాకు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లుతున్నా .. ఇటు ప్రభుత్వ యంత్రాంగం కానీ, అటు ప్రజాప్రతినిధులు కానీ నోరు మెదపకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి.

-చోద్యం చూస్తున్న మైనింగ్,రవాణా శాఖ

తెలంగాణ ప్రాంతంలోనికి ఇతర రాష్ట్రాల నుండి మైనింగ్‌కు సంబంధించి ఎటువంటి వాహనాలు ప్రవేశించినా తెలంగాణ నిబంధనల ప్రకారం మైనింగ్ శాఖ టన్నుల వారిగా లెక్కకట్టి వే బిల్ జారీ చేయాల్సి ఉంది. అయితే భద్రాచలం సరిహద్దులో ఉన్న ఆంధ్ర ప్రాంతం అయిన గుండాల ఇసుక ర్యాంపు నుండి రాత్రింపగళ్ళు తేడా లేకుండా వందల సంఖ్యలో లారీలు పరిమితికి మించి అక్రమ ఇసుక లోడ్‌తో భద్రాచలం మీదుగా ప్రయాణిస్తున్న ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై మైనింగ్ శాఖకు ఇసుక మాఫియాకు లోపాయికారి ఒప్పందాలు ఉన్నాయా అనే అనుమానం ప్రజాసంఘాలు వ్యక్తం చేస్తున్నాయి. ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణలోకి ప్రవేశించాలంటే టన్నుకు రూ.400ల పన్ను కట్టాల్సి ఉంది. అంటే సుమారు భద్రాచలం మీదుగా రోజుకు 100 లారీలు ఒక్కింటికి 25 టన్నుల తక్కువ కాకుండా సుమారు 25,000 టన్నుల ఇసుక అక్రమంగా తరలిస్తున్నారు. అంటే సుమారు తెలంగాణ ప్రభుత్వ ఖజానాకు రోజుకు సుమారు రూ.10లక్షల నష్టం వాటిల్లుతున్నా మైనింగ్ అధికారులు చోద్యం చూస్తున్నారంటే ఆంతర్యం ఏమిటని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. అదేవిధంగా ఆంధ్ర, తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో ఏర్పాటు చేసి ఉన్న రవాణా శాఖ కార్యాలయం మీదుగా నిబంధనలకు విరుద్ధంగా అధిక బరువుతో లారీలు అక్రమ ఇసుక రవాణా చేస్తున్నా .. రవాణా శాఖ అధికారి అటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటి ? అంతేకాకుండా పాల్వంచ మండలం నాగారం సమీపంలో ఉన్న రవాణా శాఖ కార్యాలయం మీదుగా భద్రాచలం, మణుగూరు మీదుగా ప్రయాణించే ప్రతి వాహనం వెళ్ళాల్సి ఉంటుంది. నిబంధనలకు విరుద్ధంగా నిత్యం అధిక బరువుతో ప్రయాణించే లారీలపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా అనుమతి కల్పిస్తూ ముద్ర గుద్ది మరి పంపిస్తున్నారంటే దీని ఆంతర్యం ఏమిటని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి.

-మామూళ్ళ మత్తులో అధికార యంత్రాంగం

ఆంధ్ర ప్రాంతం నుండి ఇసుకను ఇతర రాష్ట్రాలకు తరలించడం ఆ ప్రభుత్వం నిషేధించింది. కానీ భద్రాచలం సరిహద్దు ఆంధ్ర ప్రాంతం నుండి యద్దేశ్చగా నకిలీ వేబిల్‌లతో భద్రాచలం మీదుగా లారీలు తరలిస్తూ రూ.40వేలకు, భద్రాచలం పట్టణంలోకి ట్రాక్టర్‌ల ద్వారా అక్రమ ఇసుకను తరలించి స్టాక్ పాయింట్‌లు ఏర్పాటు చేసి ట్రాక్టర్ ఇసుక బహిరంగంగా రూ.4వేలకు విక్రయిస్తున్నా స్థానిక అధికారులు చూసి, చూడనట్లు ఉంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టపగలు, పట్టణంలో ఒక పక్క ట్రాఫిక్ పోలీసులు విధుల్లో ఉండగా .. నిఘా నేత్రాల పర్యవేక్షిస్తుండగా, ప్రధాన రహదారులపై అతి వేగంతో ఇసుక ట్రాక్టర్‌లు ప్రయాణిస్తున్నా పట్టించుకున్న దాఖలాలు ఎక్కడా కనిపించడం లేదని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. అప్పుడప్పుడు అడపా, దడపా, ఒకటి, అర నామమాత్రంగా పై అధికారుల దృష్టికి వెళ్ళి ఒత్తిడి పెరిగినప్పుడు కేసులు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్న దాఖలాలే తప్ప, ఖచ్చితంగా అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలి అని, ప్రభుత్వ ఖజానాకు తూట్లు పొడిచే వారిపై చర్యలు తీసుకోవాలనే ఆకాంక్ష ఏ కోశాన కనిపించడం లేదని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇసుక మాఫియా ఇంత బహిరంగంగా అక్రమ ఇసుక వ్యాపారం నిర్వహిస్తున్నారంటే అధికారుల సహాయసహకారాలు ఉండబట్టే కొనసాగుతున్నాయని, అధికార యంత్రాంగం మామూళ్ళ మత్తులో కూరుకుపోయిందని ప్రజాసంఘాలు మండి పడుతున్నాయి.

-ప్రశ్నించే వారికి నోట్లతో సమాధానం ?

నకిలి వేబిల్‌లతో, పరిమితికి మించి అధిక బరువుతో, ప్రయాణించే అక్రమ ఇసుక లారీలను అడ్డగించి ఇదేమిటని ప్రశ్నించే వారిని, ఇసుక మాఫియా సామ, ధాన, దండోపాయాలను ఉపయోగించి లోబరుచుకుంటున్నాయని వార్తలు వినిపిస్తున్నాయి. అక్రమ ఇసుక రవాణాపై ప్రశ్నించే వారిని మొదట గుత్తేదారుడు అనుచరులతో భయపెడుతూ, అదికారులతో హెచ్చరికలు ఇస్తూ, అంతకీ వినని వారికి నగదుతో నోరు నొక్కేస్తున్నారని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. గుండాల ఇసుక క్వారీ ప్రాంతాన్ని పరిశీలిస్తే డంపింగ్ ప్రదేశాలలో ఇసుక గుట్టలు ఎకరాల ప్రదేశంలో ఆకాశాన్ని తాకుతూ కనిపిస్తున్నాయి. నిత్యం వేలాది వాహనాలు ప్రయాణించే జాతీయ రహదారి వెమ్మట డంప్ యార్డ్‌ను చూస్తే ఇది ఇసుక డంప్ యార్డ్‌నా ...? లేదా భూమికి ఆకాశానికి వేసిన ఇసుక మార్గమా అన్న అనుమానం రేకెత్తిస్తుంది. ఈ యార్డుల్లో నుండి తరలివెళ్ళే ఇసుక వాహనాలే కాకుండా నేరుగా గోదావరి నదిలోనికి పర్మినెంట్ రోడ్డు మార్గాలు నిర్మించి లారీలను గోదావరి గర్భలోకి దింపి భారీ వాహనాలతో ఇసుకను లోడ్ చేసి నేరుగా తరలిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అటు ఆంధ్ర అధికారులు, ఏమీ పట్టనట్లు చోద్యం చూస్తున్నారు. అనేక ప్రజాసంఘాలు పోరాటాలు చేసి కేసుల్లో ఇరుక్కుని, చేసేదేమీ లేక ఇసుక మాఫియా ఆగడాలకు లొంగి ప్రవర్తిస్తున్నారని ఆరోపణలు వినిస్తున్నాయి. ఇప్పటికైనా తెలంగాణ ప్రాంత అధికారులు స్పందించి ప్రభుత్వ ఖజానాకు ఏర్పడుతున్న భారీ నష్టాన్ని పూడ్చే విధంగా పనిచేస్తారని ప్రజలు కోరుతున్నారు.

దద్దరిల్లిన దండకారణ్యం

(మొదటి పేజీ తరువాయి..)

-దాడి జరిగింది ఇలా ...

అటవీ ప్రాంతం దద్దరిల్లింది. ఎటు నుండి బాంబు వస్తున్నాయో తెలియక పామేడులో పాటు ధర్మారం పరిసర ప్రాంత గ్రామాలు ప్రజలు రాత్రంగా బిక్కుబిక్కుమంటు కాలం గడిపారు. మావోయిస్టులు బేస్ క్యాంపులే లక్ష్యంగా చేసుకుని దాడికి దిగారు. మొదట పామేడు రహ దారిపై చెట్లు నిరిక రహదారికి ఆటంకం కలిగిం చారు. మూడు బేస్ క్యాంపులే లక్ష్యంగా చేసు కుని నాలుగు వైపులా చుట్టుముట్టి కాల్పులకు దిగారు. మావోల ముప్పేట దాడికి అప్రమత్తం అయిన భద్రతా బలగాలు విధిగా వారిపై కాల్పులు జరిపారు. రాత్రి సమయం కావడంతో మావోయిస్టులు మాటు వేసిన ప్రాంతాలను తెలుసుకునేందుకు పారా లైట్‌లను ఉపయోగించి వారిని లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపారు.

-మూడు బేస్ క్యాంపులే లక్ష్యం

ఛత్తీస్‌ఘడ్‌లోని పామేడు పోలీసు స్టేషన్ పరిధిలో రెండు బేస్ క్యాంపులు, పామేడు పోలీసు స్టేషన్‌ను లక్ష్యంగా చేసుకుని కాల్పులకు తెగబడ్డారు. ధర్మారంలోని చింతవాగు ఒడ్డున నూతనంగా నిర్మిస్తున్న బేస్ క్యాంపు వలన ఆ ప్రాంతంలో మావోయిస్టుల ఒడ్డున నూతనంగా నిర్మిస్తున్న బేస్ క్యాంపు వలన ఆ ప్రాంతంలో మావోయిస్టుల ఉనికికే ప్రమాదం పొంచి ఉందని ముందే గ్రహించిన మావోయిస్టులు పథకం ప్రకారం దాడి చేశారు. పామేడు సమీపంలో గాంపాడు గ్రామం మీదుగా వచ్చి కాల్పులకు పూనుకున్నారని సమాచారం. మునుపెన్నడూ లేని విధంగా భారీ ఎత్తున దాడికి పాల్పడిన ఘటనలు లేవని సీఆర్‌పీఎఫ్ పోలీసులు, గ్రామస్తులు తెలిపారు.

-లాకెట్ లాంచర్‌లతో ముప్పేట దాడి

బేస్ క్యాంపులపై దాడికి మావోయిస్టులు

శక్తివంతమైన లాకెట్ లాంచర్‌లను ఉపయోగించినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. ధర్మారం బేస్ క్యాంపు నిర్మాణ పనులకు వచ్చిన కూలీలు చింతవాగు ఒడ్డున గల మామిడి చెట్ల కింద గూడు ఏర్పాటు చేసుకుని పనులు చేస్తున్నారు. సాయంత్రం పనులు ముగించుకుని సేద తీరుదామని అనుకున్న తరు ణంలో ఒక్కసారిగా కాల్పుల మోత మొదలైంది. గుడారాల్లో సేద తీరుతున్న వారిపై నుండి రాకెట్ లాంచర్‌లు తుపాకీ గుల్లు దూసుకు వస్తున్నాయి. దీంతో వారికి ఏం చేయాల్లో పాలుపొక పోవడంతో బిక్కుబిక్కుమ ంటూ రాత్రింగా గూడా రాల్లోనే మగ్గుతూ కాలం గడిపారు. కూలీలు సేదతీరిన గూడారాల్లో భారీ లాకెట్ లాంచర్ పడడంతో ఇక తమ ప్రాణాలు పోయాయి అనుకు న్నారు. అంతా కానీ మావోయి స్టులు వేసిన లాకెట్ లాంచర్ పేలకపోవడంతో ప్రాణా లు మిగిలాయని ప్రత్యక్ష సాక్షలు మీడియా కు తెలిపారు. ఆ సమయంలో 40 మంది వరకు ఉన్నామని తెలిపారు. మావోలు బేస్ క్యాంపులనే లక్ష్యంగా చేసుకుని మునుపెన్నడూ లేని విధంగా భారీ చిన్నపాటి రాకెట్ లాంచర్లతోనే దాడికి పాల్పడ్డారు. పెద్ద ఎత్తున వాటిని ఉపయో గించినట్లు సమాచారం. వారు విసిరిన భారీ శక్తివంతమైన రాకెట్ లాంచర్ దాడికి పామేడు గ్రామ సమీపంలో ప్రధాన రహదారిపై పెద్ద గొయ్యి పడింది. అంతే వారు వినియోగించిన ఏ పాటియో అర్థం అవుతుంది. మరికొన్ని రాకెట్ లాంచర్‌లు పేలకుండా అక్కడక్కడ పడి ఉన్నాయని తెలిపారు. సీఆర్‌పీఎఫ్ బేస్ క్యాంపు ముందు ప్రధాన రహదారిపై తేలికపాటి రాకెట్ లాంచర్ పేలకుండా పడి ఉండడం గమనార్హం.

-దీటుగా ఎదుర్కొన్న భద్రతా బలగాలు

మూడు వైపులా నుండి మావోయిస్టులు రాకెట్ లాంచర్‌లు తుపాకీలకు పదునుపెట్టి కాల్పులకు ఎగబడటంతో వారిని ధీటుగా ఎదుర్కొనేందుకు తమ ఆయుధాలకు పనిపెట్టారు. ఈ క్రమంలో పారాలైట్‌లు, ఏకే 47 వంటి శక్తివంతమైన ఆయుధాలతో ఎదురుదాడికి దిగారు. మావోలే లక్ష్యంగా చేసుకుని తుపాకీ గుళ్ళ వర్షం కురిపించారు. గుళ్ళు (రౌండ్లు అయిపొయిన కొద్ది క్యాంపు నుండి బల్లెట్ ప్రూఫ్ బాంబ్ ప్రూఫ్ వాహనంలో మూడు దఫాలుగా తుపాకీ గుళ్ళను రప్పించి కాల్పులు జరిపారు. రాత్రి ఏడుగంటల నుండి బుధవారం తెల్లవారి జామున ఐదు గంటల వరకు కాల్పులు జరిగాయి. అంటే పెద్ద మొత్తంలో పరస్పర దాడి, ప్రతి దాడి జరిగినట్లు తెలుస్తుంది. కనుక పండుగ రోజు ఈ దాడి జరగడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. ఎటు నుండి ఏ బాంబ్ వచ్చి పడుతుందో తుపాకీ గుళ్ళు దూసుకు వస్తాయన్న భయంతో ఇంట్లో నుండి ఒక్కరూ కూడా బయటకు రాకపోవడం గమనార్హం. నిద్రలేమి రాత్రితో గడపాల్సి వచ్చిందని పామేడు గ్రామస్తులు తెలిపారు. ఇటీవల కాలంలో భారీ ఎత్తున ఎదురు కాల్పులలు చోటుచేసుకోవడం ఇదే ప్రథమం అన్నారు.

-జవాన్‌లకు గాయాలు ..?

మావోయిస్టులు జరిపిన దాడిలో సుమారు తొమ్మిది మంది గాయపడినట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే ఎదురు కాల్పులు జరిగిన విషయాన్ని తెలుసుకున్న చర్ల మీడియా బృందం వివరాలు సేకరించేందుకు ఘటనా ప్రాంతానికి వెళ్లగా మీడియాకు బేస్ క్యాంపు పోలీసులు అనుమతి నిరాకరించారు. మావోయిస్టులు ఆ ప్రాంతంలో ల్యాండ్‌మైన్, ప్రెసర్ బాంబులు అమర్చి ఉంటారని, అటుగా వెళ్లవద్దని వాధించారు. ఉన్నతాధికారుల నుండి ఆదేశాల ప్రకారం తామునడుచుకుంటామని ఎవరిని అటువైపుగా వెళ్లవద్దని ఆదేశాలు ఉన్నాయని, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది అడ్డుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అటుగా వెళ్ళే ప్రయాణికులు సైతం అనుమతి నిరాకరించారు.

ఆరోగ్య కేంద్రాల్లో మంత్రి పొంగులేటి ఆకస్మిక తనిఖీలు

తిరుమలాయపాలెం, ప్రభాతవార్త

ప్రభుత్వాస్పత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసరఫరాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి తిరుమలా యపా లెం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనికీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ద్వారా అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇన్‌పేషెంట్, అవుట్ పేషెంట్ రికార్డులు పరిశీలించారు. ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలో తనిఖీ సమయంలో విధుల్లో లేని వైద్యులు, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుమతిలేని గైర్హాజరుపై సంజాయిషీకి ఆదేశించాలన్నారు. ప్రభుత్వం& వైద్య రంగానికి పెద్దపీట వేస్తుందని, ఆరు హామీల్లో వైద్యనికి సంబంధించిన ఆరోగ్యశ్రీ పరిమితి పెంపును అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే అమలులోకి తెచ్చిందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే వారిలో పేదలు ఎక్కువగా ఉంటారని, పేదలకు అందుబాటులో ఉండి, మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను మంత్రి ఆదేశించారు. మంత్రి తనిఖీ సందర్భంగా జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, తిరుమలాయపాలెం ఎంపీడీఓ సీహెచ్ శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

డిసిఎంఎస్ చైర్మన్ కారు జప్తు ?

ఖమ్మం, జనవరి 17 ప్రభాతవార్త

జిల్లా మార్క్‌ఫెడ్ చైర్మన్ (డిసిఎంఎస్) రాయల వెంకట శేషగిరిరావు ఉపయోగించే కారును బుధవారం డిసిసిబి అధికారులు జప్తు చేసినట్లు సమాచారం. రాయల శేషగిరిరావు మార్క్‌ఫెడ్ చైర్మన్ హోదాలో ఉపయోగించే కారు ను డిసిసిబిలో రుణం తీసుకొని కొనుగోలు చేసినట్లు తెలిసింది. కాగా ఇందుకు సంబంధించిన రుణం చెల్లించటంలో ఆలస్యం కావడంతో అధికారులు ఆ కారును బుధవారం జప్తు చేసినట్లు తెలిసింది. ఆర్.వి. శేషగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకుడు. ఆయన తల్లాడ మండలం లోని గంగదేవిపాడు సహకార సంఘం చైర్మన్‌గా ఉన్నారు. ఆయన గత కొన్నే ళ్లుగా గంగదేవిపాడు సహకార సంఘం చైర్మన్ హోదాలో పనిచేస్తున్నారు. ఆయా కాలంలో ఆయన ఒక సారి డిసిసిబి డైరెక్టర్‌గా కూడా ఎన్నిక య్యారు. ఈ దఫా ఆర్.వి.శేషగిరి డిసిసిబి చైర్మన్ పదవికి పోటీలో ఉండ గా సమీకరణల్లో భాగంగా డిసిసిబి చైర్మన్‌గా కూరకూల నాగభూషణంకు దక్కగా ఆర్.వి.శేషగిరిని డిసిఎంఎస్ చైర్మన్ పదవి దక్కింది.

పొంగులేటి సమక్షంలో నెల్లూరి వీరభద్రం కాంగ్రెస్‌లో చేరిక

పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేయాలని మంత్రి సూచన

ఖమ్మం రూరల్,/ కూసుమంచి, జనవరి 17, ప్రభాతవార్త

కూసుమంచి మండలం గట్టు సింగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నెల్లూరి వీరభద్రం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. బుధవారం కూసుమంచి మండలంలో మంత్రి పొంగులేటి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి గట్టు సింగారం గ్రామానికి రాగా స్థానిక కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కాంగ్రెస్ నాయకురాలు వెల్లంపల్లి కాంతమ్మ నివాసానికి మంత్రి వెళ్లారు. కాంతమ్మ, నెల్లూరి వీరభద్రం కుటుంబం శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం నెల్లూరి వీరభద్రం, ఆయన కుటుంబ సభ్యులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావడ కోసం కార్యకర్తలు కష్టపడి పని చేశారని, భారీ మెజార్టీతో విజయం వచ్చే విధంగా కృషి చేశారని అన్నారు. మీరు ఇచ్చిన ఈ గౌరవం ఎన్నడూ మరువలేనిదన్నారు. మీ కృషి ఫలితం దక్కే విధంగా పని చేస్తామని అన్నారు. ప్రజరంజకంగా పరిపాలన అందిస్తామన్నారు. గ్రామాల్లో ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో కాంగ్రెస్‌ను గెలిపించాల్సిన అవసరం మన అందరిపై ఉందన్నారు. అందుకే గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలన్నారు. పాత, కొత్త పార్టీ నాయకులందరిని గౌరవిస్తానని అన్నారు. కష్టానికి తగిన ప్రతిఫలం కాంగ్రెస్ అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు మట్టె గురవయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల నాగేశ్వరరావు, చరణ్ రెడ్డి, జొన్నలగడ్డ రవికుమార్, పెండ్ర అంజయ్య, బజ్జూరి వెంకట్ రెడ్డి, జుకూరి గోపాల్, సుధాకర్ రెడ్డి, వడ్డియా సెట్రామ్ నాయక్, సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి, బిసి సెల్ మండల మండలాధ్యక్షులు మునుగంటి రాములు, గట్టు సింగారం సర్పంచ్ నెల్లూరి ఖాదర్ బాబు, ఆలేటి రాంబాబు, కాంతారావు, గుడిపల్లి రాధాకృష్ణ, వీరారెడ్డి, చాట్ల సత్యనారాయణ, సుధాకర్, హనుమారెడ్డి, పాపారావు, ఉమా, రెడ్డిబోయిన రమణ, నాగిరెడ్డి పాషా, ఉదయ్, లోడిగ రమేష్, రవి, శేషిరెడ్డి, రాములు, బానోతు సుకన్య తదితరులు హాజరయ్యారు.

అధ్వాన్నంగా వ్యవసాయశాఖ పనితీరు

-పంటల నమోదుపై నిర్లక్ష్యం..రైతులకు శాపం

-ఇంచార్జ్ వ్యవసాయాధికారులతో కొనసాగింపు

చిట్యాల, జనవరి 17, ప్రభాతవార్త

మండలంలో వ్యవసాయశాఖ పనితీరు అధ్వానంగా మారిందని రైతులు ఆరోపణలు కుప్పిస్తున్నారు. గత మూడేండ్లుగా ఇంచార్జ్ వ్యవసాయాధికారితో ఆశాఖ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ అబాసు పాలవుతుందని రైతులు మండిపడుతున్నారు. ప్రతి వ్యవసాయ సీజన్‌లో కిందిస్థాయి అధికారులు పంటలకు సంబంధించిన వివరాలను నమోదు చేసుకుని పంటల పట్ల రైతులకు అవగాహన కల్పించాల్సి ఉంటుంది. ఇందుకు భిన్నంగా వ్యవసాయశాఖ అధికారులు నామమాత్రంగా గ్రామాలను సందర్శించినట్లుగా వ్యవహరిస్తూ విధులు నిర్వహించడం పరిపాటిగా మారిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కల్తీ మందులను నివారించేందుకు ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేయాల్సిన అధికారులు నామా మాత్రపు దాడులు జరిపి కమీషన్‌లు పుచ్చుకుంటున్నారని విమర్శలు ఉన్నాయి. గతంలో ఇక్కడ పనిచేసిన వ్యవసాయ శాఖ అధికారి అనారోగ్యం భారినపడడంతో టేకు మట్ల వ్యవసాయాధికారికి చిట్యాల వ్యవసాయాధికారి బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. రెండు మండలాల శాఖ పనితీరు అధ్వాన్నంగా తయారైందని విమర్శలు గుప్పిస్తున్నారు. పంటల వివరాలను వ్యవసాయశాఖ అధికారులు సక్రమంగా నమోదు చేయకపోవడం వల్ల పత్తి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని అన్నారు. తమ ఉత్పత్తులను రైతులు విక్రయించడానికి ఆధార్, బ్యాంకు ఖాతా, విస్తీర్ణం పలు వివరాలను సీసీఐ అధికారులకు ఇవ్వాల్సి ఉంటుంది. భూమి ఉన్న రైతులకు సైతం పత్తివంట వివరాలను అధికారులు సిబ్బంది సక్రమంగా నమోదు చేయకపోవడం వల్ల ఇతర రైతుల భూముల వివరాలను బ్యాంకు ఖాతాలను ఇవ్వాల్సిన దుస్థితి తలెత్తిందని వాపోతున్నారు. బ్యాంకుల్లో జమ అయ్యే డబ్బులు సకాలంలో అందడంలేదని, ఇతర రైతుల అప్పులకోసం అధికారులు అనేక కొర్రీలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల

పరిస్థితి అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి అనే చందంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి, అధ్వాన్నంగా మారిన మండల వ్యవసాయ శాఖ పనితీరును మెరుగుపరుచాలని, రైతుల పంటల వివరాలను సక్రమంగా నమోదు చేసి, రైతులకు తలెత్తే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈవిషయమై మండల వ్యవసాయాశాఖ అధికారిని వివరణ కోసం ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

బాలికల దినోత్సవాన్ని ప్రభుత్వం నిర్వహించాలి

-సహ చట్టం మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్

మల్హర్‌రావు, జనవరి 17, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోతవ్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలరి సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం మండలంలోని కొయ్యూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆడపిల్లని మా ఇంటి మహలక్ష్మీ అని, దేవతతో పోల్చుతారని కానీ వాస్తవ పరిస్థితులు చూస్తే ఇందుకు భిన్నంగా ఉన్నాయన్నారు. నిత్యం వారిపై ఏదో ఒక

రూపంలో దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటా, బయట అనేక ఆంక్షలు ఉంటాయని, ఆడపిల్లలు జీవించే హక్కు మగపిల్లలు జీవించే హక్కులాగా గౌరవింపబడలేదన్నారు. అమ్మాయి పుడుతుందని తెలిసిన వెంటనే పుట్టక ముందే బ్రూణ హత్యలకు పాల్పడుతున్నారన్నారు. అమ్మయిలకి సురక్షితంగా ఉండే వాతావరణం ఉండి, చక్కని చదువు ఉండి, ఆరోగ్యకరమైన జీవితం గడపగలిగే అవకాశం ఉంటే వారు తల్లులుగా, వ్యాపార వేత్తలుగా, గృహిణీలుగా, రాజకీయ నేతలుగా ఎదిగి దిశానిర్దేశం చేయగలుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి ఏటా అక్టోబర్ 11న అంతర్జాతీయ బాలిక దినోత్సవం జరుపుతారని, మనదేశంలో జనవరి 24న జాతీయ బాలికల దినోత్సవం జరుపుతున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఇచ్చిన, ప్రాధాన్యత బాలికల దినోత్సవానికి కూడా ఇవ్వాలని, అడపిల్లలు చదువుకోవడానికి ప్రభుత్వాలు అన్ని వసతులు కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షుడు చొప్పరి రాజయ్య, ప్రధాన కార్యదర్శి శనిగల లక్ష్మణ్, కార్యదర్శి బండి సుధాకర్ పాల్గొన్నారు.

పదకొండైనా తెర్చుకోని అంగన్‌వాడీ సెంటర్

కాటారం, జనవరి 17, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని ఇబ్రహీంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల పోతుల్వాయి అంగన్‌వాడీ సెంటర్ పదకొండు అయినా కానీ తెర్చుకోలేదు. దీంతో మహదేవపూర్ సిడిపిఓ ఆర్.రాధిక ఆకస్మికంగా తనిఖీ చేస్తుండగా అంగన్‌వాడీ సెంటర్‌కు తాళం వేసి ఉంది. దీంతో సంబంధిత టీచర్‌ను సిడిపిఓ పిలిపించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి సెలవు పెట్టకుండా అంగన్‌వాడీ సెంటర్‌ను ఎందుకుత తాళంవేసి ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈవిషయమై సంబంధిత అంగన్‌వాడీ టీచర్, ఆయాలను సిడిపిఓ ఏమేరకు చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే మరి..! వారివెంట ఎమామర్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ ఉన్నారు.

నేడు ఎన్‌టిఆర్ వర్ధంతి -అన్నదానం

వైరా,జనవరి17,(ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 28వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం వైరా మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు కిలారి సురేందర్ ఏర్పాటు చేసిన సమావేశానికి విచ్చేసిన వైరా నియోజకవర్గ ఇంచార్జి చెరుకూరి చలపతిరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే ఎన్‌టిఆర్ వర్ధంతిని ఈ సంవత్సరం కూడా ఘనంగా వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ప్రతిఒక్కరూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అలాగే మండల నాయకులు ఎన్‌టిఆర్ అభిమానులు తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు హాజరవ్వాలని ప్రతిఒక్కరూ జరిగే అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షులు మందడపు మధుసూదన్‌రావు, ప్రచార కార్యదర్శి మేదరమెట్ల పూర్ణచంద్రరావు, ఉయ్యూరి అప్పారావు, పట్టణ అధ్యక్షులు మన్నంపల్లి ప్రదీపు, మద్దిన్ని రామారావు, మోత్కూరు వెంకటేశ్వరరావు, మురళి, రమేష్, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఆర్థిక సహాయం, లాప్‌టాప్ వితరణ

వైరా,జనవరి17,(ప్రభాతవార్త:

వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ డాక్టర్ కాపా లోహిత పుట్టినరోజు సందర్భంగా కుట్టుమిషన్ వితరణ, విద్యార్థికి ఆర్థిక చేయూత అందించారు. వైరా క్లబ్ అధ్యక్షురాలు వుండ్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో పుట్టినరోజు జరుపుకుంటున్న లయన్ డాక్టర్ కాపా లోహిత పుట్టినరోజు సందర్భంగా గొల్లపూడికి చెందిన ఉప్పు అనూషకు కుట్టుమిషన్ అందించారు. కొణిజర్లకు చెందిన విద్యార్థి పందిలా ఉషకి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ పేద మహిళలను ఆర్థికంగా ఆదుకోవడంలో గ్రేట్ విజన్ క్లబ్ ముందు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్‌బాబు, ఆర్‌సి లగడపాటి ప్రభాకర్‌రావు, గంగవరపు కిషన్, వుయ్యూరు రామకృష్ణ, కె.గోపి, జాలాది మహాలక్ష్మి పాల్గొన్నారు. కాంగ్రెస్‌లో చేరిన నెల్లూరి వీరభద్రం

నూతన వస్త్రాలంకరణ వేడుకల్లో శ్రీనుబాబు

మహముత్తారం, జనవరి 17, ప్రభాతవార్త

మండలంలోని మీనాజీపేట గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు కొవ్వూరి స్రవంతి-తిరుపతిల కూతురు నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పాల్గొని చిన్నారని ఆశీర్వదింపజేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఎలక్షన్ క్యాంపెనింగ్ జాయింట్ కన్వీనర్ ఇనుకొండ వెంకటరెడ్డి, పిసీసీ మెంబర్ బెలకలంకొండ కిష్టయ్య, ఎంపిపి రత్నం సుబద్ర-సడవలి, జడ్పీటీసీ లింగమల్ల శారధ-దుర్గయ్య, వైస్ ఎంపిపి గంట ఉమా-దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడవలి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జాతోత్ వంశీ, సర్పంచ్‌లు లక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జాడీ రాజయ్య, వేల్పుల సరిత-తిరుపతి, కో-ఆప్షన్ మెంబర్ నజీర్‌ఖాన్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జాడీ కీర్తిబాయి, మాజీ సర్పంచ్ ఓలపు శంకర్, ముక్కెర రాంనారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గడ్డం రాజబాపు, పిఏసిఎస్ మాజీ ఛైర్మన్ ముక్కెర రాజమల్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి తూటి భాస్కర్ రెడ్డి, మల్లారెడ్డి, నాయకులు బౌతు రాజేందర్, అట్టెం రమేష్, నవరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానానికి విరాళం

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నధాన పథకానికి బుధవారం భారీగా విరాళాలు సమకూరాయి. ముందుగా ఖమ్మం జిల్లా సహకారనగర్ వాస్తవ్యులు దేశగాని సత్యనారాయణ, నరసింహాస్వామి, ఆదినారాయణలు రూ.1,00,116ల విరాళం సమర్పించగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడ జిల్లా ఇంద్రపాలెం వాస్తవ్యులు అనంతరామారావు, మాణిక్యాంబ దంపతులు రూ.1,00,001లను సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయ దర్శనం కల్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. అనంతరం దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. అధికారులు శ్రీస్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.

ఐటీసీ రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర ఆధ్వర్యంలో విద్యార్థికి ఆర్థిక సాయం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర వారి ఆధ్వర్యంలో మెడికల్ విద్యార్థి వంశీకి మేము తోడున్నము అంటూ తనకి నిత్యావసర ఖర్చుల కోసం రూ.1లక్ష ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనిట్ హెడ్ సిద్ధార్థ మహంతి, ఐటీసీ యూనిట్ హెచ్ఆర్ హెడ్ శ్యాం కిరణ్, చెంగల్ రావు, యాగి చంద్రశేఖర్, చాంద్ బాషా, నాగ మల్లేశ్వరరావు, దినేష్, శ్రీకాంత్ రెడ్డి, కెవిఆర్, రోటిరియన్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రస్తుత ఐటీసీ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ జయంత్ కుమార్ దాస్, సెక్రెటరీ కేవీఎస్ గోవిందరావు, రోటరాక్ట్ ప్రెసిడెంట్ నీలి మురళి, సెక్రెటరీ గాయత్రి నిర్వహించారు.

ప్రమాదవశాత్తు వాగులో పడి వ్యక్తి మృతి

నెల్లికుదురు, జనవరి 17, ప్రభాతవార్త

ప్రమాధవశాత్తు ఆకేరువాగులో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది.స్థానిక ఎస్ఐ క్రాంతి కిరణ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..మండల కేంద్రానికి చెందిన మృతుడు గుండగాని ఐలయ్య (50) గత కొన్ని సంవత్సరాలుగా తాగుడకు బానిసై మద్యం సేవించేవాడని,దీనికి తోడు మృతునికి ఫిట్సు వచ్చేదని,ఈ విషయంలో తన భర్త ఐలయ్యను తాగుడు మానమని చెప్పినా వినేవాడు కాదని,నాతో తరచు గొడవపడ్తుండటంతో గత 20సంవత్సరాల క్రితం ఇద్దరు కుమారులను పట్టుకుని తన తల్లిగారి ఇల్లు రాయపర్తి మండలం పెరికెడులో కూలీనాలి చేసుకుంటు జీవిస్తున్నానని,ఈ నెల 15న చేపలు పట్టుకునుటకు ఆకేరువాగుకు పోగా, ప్రమాధవశాత్తు వాగులో పడటంతో మృతదేహాన్ని బుధవారం 17న గ్రామస్తులు వాగులో గుర్తించినట్లు నాకు చెప్పారని,నా భర్త మరణంపై ఎటువంటి అనుమానాలు లేవని భార్య గుండగాని యాకమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఫైనల్‌కి చేరిన యూసుఫ్ కప్

బ్యాటింగ్‌లో 62 పరుగులు చేసి బౌలింగ్‌లో ఒక వికెట్ తీసిన గుంటుపల్లి భద్రాచలం ప్లేయర్ దిలీప్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గత 16 సంవత్సరాలుగా మిత్రుని జ్ఞాపకార్థంగా నిర్వహిస్తున్నటువంటి యూసుఫ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ భద్రాచలం, బూర్గంపహాడ్ జట్ల మధ్య జరగనుంది. మొదటి సెమీ ఫైనల్ మ్యాచులో టాస్ ఓడిపోయి బ్యాటింగ్ చేసిన స్కై లెవెన్ బూర్గంపహాడ్ జట్టు 15 ఓవర్లకు గాను 7 వికెట్ల నష్టానికి 134 పరుగులు చేసింది. 135 పరుగుల విజయ లక్ష్యంతో ఫరీద్ ఎలేవన్ పాల్వంచ జట్టు 9.5 ఓవర్‌లలో 73 పరుగులు చేసి ఆలౌట్ అయింది. 27 పరుగులు చేసి, ఐదు వికెట్లు తీసిన స్కై లెవెన్ బూర్గంపహాడ్ ఆటగాడు పండు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గెలుచుకున్నాడు. ఈ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుని బ్యాటింగ్ చేసిన ట్రోఫీ స్పాన్సర్ డేగల రాజు యాదవ్, జక్కం సర్వేశ్వరరావు అందజేశారు. రెండవ సెమీ ఫైనల్ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్

చేసినటువంటి గుంటుపల్లి లెవన్ భద్రాచలం జట్టు నిర్ణీత 15వ ఓవర్లకు గాను ఆరు వికెట్ల నష్టానికి 188 భారీ పరుగులు చేసింది. 189 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన పాల్వంచ జట్టు 13.5 ఓవర్లలో 100 పరుగులు చేసి ఆల్ అవుట్ అయి ఓటమి చెందింది. గెలుచుకున్నాడు. ఈ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుని ద్వితీయ క్యాస్ట్ ప్రైస్ మనీ స్పాన్సర్ గుంటుపల్లి రామకృష్ణ, సీనియర్ క్రీడాకారులు సాదిక్, ఆర్గనైజింగ్ కమిటీ సోహెల్ పాషా చేతుల మీదుగా అందించారు.

మారాయిగూడెంలో అగ్నిప్రమాదం

-అగ్నిప్రమాదంలో దగ్ధమైన పూరిల్లు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని మారాయిగూడెం గ్రామంలో బుధవారం సాయంత్రం జరిగిన అగ్నిప్రమాదంలో కారం రామకృష్ణకు చెందిన పూరిల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ అగ్నిప్రమాదంలో సుమారుగా రూ.5లక్షల వరకు ఆస్తినష్టం

సంబవించినట్లు బాధిత కుటుంబసభ్యులు తెలిపారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి పూరి గుడిసెకు నిప్పంటుకుంది. దీంతో క్షణాల్లో మంటలు ఇంటి చుట్టూరు వ్యాపించాయి. ఇటీవల తాను పండించిన పత్తిని తీసి ఇంట్లో ఉంచాడు. ఈ అగ్నిప్రమాదంలో పత్తితో పాటు ఇంట్లో ఉన్న సామాగ్రి పూర్తిగా అగ్నికి ఆహూతి అయ్యాయి. చుట్టుపక్కల ప్రజలు మంటలను ఆర్పే ప్రయత్నం చేసినా అదుపులోకి రాలేదు.

యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం ఎంపిక

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బుధవారం ఏసుక్రీస్తు ప్రార్థన మందిరం సారపాక సుందరయ్య నగర్ కాలనీలో బూర్గంపహాడ్ మండలంలోని ఆయా గ్రామాల్లో సేవ చేస్తున్న సేవకులు పాస్టర్స్ కూడుకొని బూర్గంపహాడ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్‌గా నూతనముగా ఏర్పాటు చేశారు. సమాజంలో సేవ సోషల్ యాక్టివిటీ చేయుటకు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నూతన కమిటీకి అధ్యక్షులుగా పాస్టర్ సిహెచ్.జాన్సన్, సెక్రెటరీగా కే.మహేష్, ట్రెజరర్‌గా కళ్యాణ్‌కుమార్‌ని మిగతా కమిటీ సభ్యులుగా నియమించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ.. ఈ మండలంలో ఎన్నో సేవా కార్యక్రమాలు అందరి సహకారంతో చేస్తానని తెలియజేశారు. ఈ సమావేశంలో చాలా మంది పాస్టర్స్ పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన మండల బీసీ సంఘ నేతలు

సారపాక ప్రభాతవార్త:

భద్రాచలం రామాలయానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్‌ని భద్రాద్రి రాముల వారి సన్నిధిలో కేశగాని శ్రీనివాస్ గౌడ్ సన్మానించారు. అదేవిధంగా జాజుల శ్రీనివాస్ గౌడ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పామర్తి ప్రసాద్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించి, నియామక పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి కుడిజెర్ల సమ్మయ్య, జిల్లా కార్యదర్శి గౌడగాని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కళ్ళెంలో ఉంచిన వరి ధాన్యం చోరీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం వర్ష్యాపు గ్రామానికి చెందిన తాటిపూడి రమేష్ అనే రైతులకు చెందిన వరి ధాన్యం చోరీకు గురైంది. గ్రామ సమీపంలోని వరి కళ్ళెంలో ఉంచిన 10 బస్తాల ధాన్యాన్ని మంగళవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు దొంగిలించారు. దీనిపై బాధిత రైతు దుమ్ముగూడెం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దుమ్ముగూడెం ఎస్సై కేశవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హత్యాయత్నం కేసులో నిందితుల అరెస్ట్

పెద్దవంగర,జనవరి17,ప్రభాతవార్త

మండలంలోని కొరిపెల్లి గ్రామంలో ఇటీవల దీపకోరెడ్డిపై హత్యాయత్నం చేసిన దండగులను బుధవారం అరెస్ట్ చేసినట్లు ఎస్సై పిల్లల రాజు తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం కొరిపెల్లి గ్రామానికి అత్తవారి ఇంటికి వచ్చిన దీపకోరెడ్డిపై పథకం ప్రకారం నలుగురు నిందితులు సాకి సాయికుమార్ తండ్రి యాకయ్య, సాకి మహేష్ తండ్రి యాకయ్య, సాయి యాకయ్య తండ్రి లింగస్వామి, సాకి రాములు తండ్రి లింగస్వామిలు విచక్షణ రహితంగా దాడి చేసినట్లు తెలిపారు. అతని భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి నిందితులను అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపర్చినట్లు ఎస్సై తెలిపారు.

రెండో ఎఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

డిప్యూటీ సిఎం మల్లు భట్టి

విక్రమార్కకు ఎఐటియూసి వినతి

బోనకల్, జనవరి 17, ప్రభాతవార్త

గత 16 సంవత్సరాలుగా నేషనల్ హెల్త్ మిషన్‌లో పని చేస్తున్న రెండో ఎఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని ఎఐటియూసి ఆధ్వర్యంలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కకు వినతి పత్రం అందించారు. ఈ సదర్భంగా తెలంగాణ రెండో ఎఎన్ఎం యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు తోట రామాజంనేయులు, రాష్ట్ర అధ్యక్షురాలు బడేటి వనజలు మాట్లాడుతూ గత 16 సంవత్సరాల నుండి రెండో ఎన్ఎంలు కాంట్రాక్టు బేసిన్‌లో పని చేస్తున్నారన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా వీరి బతుకులు మాత్రం మారడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ కాలంలో ఎఐటియుసి ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులకు ఎన్నో వినతి పత్రాలు ఇచ్చినా పట్టించుకునే నాధుడే లేకపోయారన్నారు. గత ప్రభుత్వ కాలంలో సమస్యల పరిష్కారం కోసం గత సంవత్సరం 16వ తేదీ నుంచి సెప్టెంబర్ 1వ తేదీ వరకు సమ్మె చేస్తే ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులకు గురి చేసిందని గుర్తు చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులను

రెగ్యులర్ చేయడం కోసం విడుదల చేసిన జిఒ 16లో కూడా వీళ్లను చేర్చలేదని, తాము చేర్చాలని విన్నవించినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలోనైనా వీరి సమస్యలు పరిష్కారం కావాలని వారు ఆకాంక్షించారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు అందజేశారు. ప్రభుత్వం ఏర్పడి ఎన్నో రోజులు కాలేదని కొన్ని రోజులు తర్వాత తానే స్వయంగా యూనియన్ నాయకులకు కబురు పంపుతామని తెలిపారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో రెండో ఎఎన్ఎంలు రెగ్యులర్ అవుతారన్న ఆశ ఉందన్నారు.

రాపల్లి, బ్రాహ్మణపల్లి, గన్నవరం రోడ్డు వేయించాలని వినతి

బోనకల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పౌర సన్మాన సభకు హాజరైన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు బ్రాహ్మణపల్లి, రాపల్లి, గన్నవారినికి కలిపే లింక్ రోడ్డును బిటి రోడ్డుగా మార్చాలని రాపల్లి నివాసి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు విన్నవించారు. ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఆయనతో పాటు సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ఉన్నారు.

కన్నుల పండుగగా విగ్రహాల ఊరేగింపు వేడుకలు

చెన్నారావుపేట, జనవరి 17, ప్రభాతవార్త

మండలంలోని లింగగిరి గ్రామంలో మంగళవారం రాత్రి విగ్రహాల ఊరేగింపు కన్నుల పండుగగా కొనసాగింది. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలోని శ్రీలక్ష్మిచెన్నకేశవ స్వామి జాతర అంగరంగ వైభవంగా కొనసాగింది. చివరి రోజు లక్ష్మిచెన్నకేశవస్వామి విగ్రహాల ఊరే గింపు ఎంతో సాంప్రదాయబద్ధంగా నిర్వహిం చారు. ఆలయ పూజారి సముద్రాల సుదర్శణ చార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం గ్రామ సర్పంచ్ మాదారపు భాస్కర్, ఉపసర్పంచ్ బూర్గు రాజ శేఖర్‌ల ఆధ్వర్యంలో విగ్రహా లను తరళిం చారు. గ్రామంలో వాడవాడన విగ్రహాల ఊరేగింపు కొనసాగించారు. ఇందు కు గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరళివచ్చారు. ఊరేగింపు వాహనాలకు ఎదురుగా వచ్చి నీళ్లను ఆరబోసి కొబ్బరికాయలు కొట్టి దీపాలతో స్వాగతించారు. స్వామివార్లను వేడుకొని మొక్కలు చెల్లించుకున్నారు.

పోలీసుల బందోబస్తు..

కాగా విగ్రహాల ఊరేగింపులో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. గత సంవత్సరం జరిగిన జాతరలోని ఘటనలు దృష్టిలో ఉంచుకొని సీఐ హతీరామ్, ఎస్ఐ శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఎలాంటి అవాం చనీయ ఘటనలు లేకుండా విగ్రహాల ఊరేగింపు ఎంతో ప్రశాంతంగా నిర్వహించారు. కాగా జాతర విజయవంతం కావడానికి సహకరించిన పోలీసు లకు గ్రామస్తులకు గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్యామ్, మల్లం సాగర్, మడబోయిన కుమారస్వామి, చీకటి వెంకన్న, రాకం వేణు, తాడెం ప్రభాకర్, అనుముల అశోక్, సాదెబోయిన రాజు, మల్లం వేణు పాల్గొన్నారు.

మేదరి సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

పరకాల, జనవరి 17, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర మేదర సంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆవిష్కరించారు. బుదవారం హన్మకొండలోని ఆయన నివాసంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ప్రతాపగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ మేదర్లను అన్ని విధాలుగా ఆదుకోవాలని ఎమ్మెల్యేని కోరగా మేదరుల సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫేసర్ వెంకటనారాయణ, ఏఐసిసి కోఆర్డినేటర్ ఉల్లెంగుల యాదగిరి, మేదరి సంఘం జిల్లా అధ్యక్షులు ప్రతాపగిరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వలపిరెడ్డి, సుధీర్‌కుమార్, ప్రచార కార్యదర్శి ముస్నా విజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు కోరుట్ల రమేష్, చిలువేరు సురేందర్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రతాపగిరి వెంకటరమణమూర్తి, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు మస్నకుమార్, విజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

గీత కార్మికుని కుటుంబాన్ని పరామర్శించిన యాదగిరి గౌడ్

ప్రభాతవార్త- సుబేదారి:

హనుమకొండ జిల్లా ఎలక్కతుర్తి మండలం దండేపల్లి గ్రామానికి చెందిన గునిగంటి తిరుపతిగౌడ్ వృత్తిలో భాగంగా తాటి చెట్టుపై నుంచి పడి మృతిచెందారు. ఈ రోజు వారి స్వగృహం నందు మృతుని చిత్రపటానికి నివాళ్లు అర్పించారు. తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్, అనంతరం మృతుని కుటుంబ సభ్యులను, పిల్లలను ఓదర్చారు. ప్రభుత్వం నుంచి వచ్చే ఎక్స్‌గ్రేషియా గీతా కార్మికుడి కుటుంబానికి ఇప్పిస్తామని అన్నారు. ఈ కారనక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింత రమేష్‌గౌడ్, హనుమకొండ జిల్లా అద్యక్షులు నకరకంటి మోహన్‌గౌడ్, గ్రామ సర్పంచ్ పుట్ట ప్రతాప్‌గౌడ్, గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు గునిగంటి రమేష్‌గౌడ్, హనుమకొండ జిల్లా ఔడ సంఘం ఉపాధ్యక్షులు మండ రవిగౌడ్, గోడిశాల వినయ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, తెలంగాణ గౌడ సంఘం కమలాపురం మండల అధ్యక్షులు అర్వేపల్లి, సమ్రాజ్యంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పంటల వివరాల నమోదు పరిశీలన,క్షేత్ర సందర్శన

ఎర్రుపాలెం,జనవరి 17, ప్రభాతవార్త :

ఎర్రుపాలెం మండలంలోని అయ్యవారిగూడెం గ్రామంకు పంటల వివరాల నమోదు పరిశీలన, క్షేత్ర సందర్శనకు జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల బుధవారం విచ్చేశారు. ఈ సందర్భంగా వరి, మిర్చి, మొక్కజొన్న మొదలగు పంటను సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు ఎకరానికి 8-10లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకొని వేపనూనె (1500పీపీఎం) 5మిల్లి లీటరు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. రైతులు తాము వేసిన పంటలను సంబందిత రైతు వేదికలు వద్ద వ్యవసాయ విస్తరణాధికారులను కలిసి నమోదు చేసుకోవడం, సరిచూసుకోవడం చేయాలని సూచించారు. అనంతరం అయ్యవారిగూడెం గ్రామంలో వ్యవసాయ పరపతి సంఘం నందు ఎరువుల దుకాణంను తనిఖీ చేశారు. ఎరువుల డీలర్లు అందరూ పీవోఎస్(పాయింట్ ఆఫ్ సెల్) మెషిన్ ద్వారా మాత్రమే ఎరువులను విక్రయించాలని, ఎప్పటికప్పుడు ఎరువుల క్రయ విక్రయాలను రిజిష్టర్లు నందు నమోదు చేయాలని సూచించారు. రైతులందరూ విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు కొనేటప్పుడు బిల్లును తీసుకొని తమ వద్ద పంట కాలాం అయ్యేంతవరకు ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండలం వ్యవసాయ అదికారి కె విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచ్ రామారావు, సొసైటీ చైర్మన్ సాంబశివరావు, ఏఈవో శ్రీకాంత్, సొసైటీ సెక్రటరీ మోహన్‌రావు, సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.

వృద్దులకు బట్టలు పంపిణీ

ఎర్రుపాలెం,జనవరి 17, ప్రభాతవార్త :

మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో ఉన్న సుదర్శన ఫౌండేషన్ చర్చి నందు పాస్టర్ జగదీష్‌పాల్ ఆధ్వర్యంలో బుధవారం 65 మంది వృద్దులకు దుస్తులను సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, యన్నం పిచ్చిరెడ్డి, రిటైర్డ్ ఎస్సై కోదండ రామారావుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పేదలకు బట్టలు అంజదేయటం చాలా అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి వెంకటరెడ్డి, బాణాల శ్రీనివాసరావు, బాణాల మోహన్‌రావు, వేమిరెడ్డి రామిరెడ్డి, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మినరసింహస్వామిని దర్శించుకున్న చల్లా జ్యోతి

పరకాల, జనవరి 17, ప్రభాతవార్త

దామెర మండలం ఊరుగొండ గ్రామంలో కొలువైన శ్రీలక్ష్మినరసింహస్వామిని బుదవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు లక్ష్మినరసింహ స్వామి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోటీ ప్రపంచంలో 'వార్తు'కు ప్రత్యేక స్థానం

వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన

సింగరేణి జీఎం(పర్సనల్) వెల్ఫేర్ బసవయ్య

కొత్తగూడెం, ప్రభాతవార్త:

ప్రస్తుత పోటీప్రపంచంలో వార్త దిన పత్రికకు ప్రత్యేక స్థానం ఉందని కొత్తగూడెం జీఎం(పర్సనల్) వెల్ఫేర్ ఆరిసి కె.బసవయ్య అన్నారు. బుధవారం ఆయన చాంబర్‌లో 'వార్త' నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్త సేకరణలో ఆహర్నిశలు శ్రమిస్తున్న పాత్రికేయులను అభినందించారు. ప్రతి రోజు వార్త దినపత్రికలో ప్రచురితమయ్యే కథనాలు ఎంతో ఆసక్తిగా ఉంటాయని పేర్కొన్నారు. తాను వార్త దనపత్రిక పాఠకుడినని ప్రజలకు ప్రభుత్వానికి వారదిగా నిలుస్తూ సమాజంలో ప్రజలు ఎందుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్న పాత్రికేయులను యాజమాన్యాన్ని ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేస్తూ విలువలతో కూడిన వార్తలను నిజానిజాలను నిగ్గుతెలుస్తూ ముందుకుసాగాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్.కె ఏజీఎమ్(పర్సనల్), బి.శశీల్‌కుమార్ డీవైపీఎమ్, కె.శ్రీనివాస్ పీవో, వరప్రసాద్ వెల్ఫేర్ పీఏ, వార్త జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు షాక్‌తో రైతు మృతి

చంద్రుగొండ, ప్రభాతవార్త:

వరిపొలంటో ఉన్న విద్యుత్తు వైరును తొలగించే క్రమంలో విద్యుత్తుషాక్‌కు గురై అక్కడికక్కడే రైతు కుక్కల శంకర్(40) మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం చంద్రుగొండ మండలం రాయికంపాడు గ్రామానికి చెందిన కుక్కల శీను వరిపొలంలో రెండవ పంట వేజేందుకు పంటను తడుపుతుండగా పొలంలో నీటినీ పారిస్తున్నాడు. పొలంపక్కనే గట్టుపై సపోర్టుఫోల్ అతనిపొలం గట్టుపై ఉండటంతో వైర్ అతనిపొలంలో పడిఉన్నది వైర్‌ను పక్కకు పెట్టే క్రమంలో వైర్‌ను తొలగిస్తుండగా అప్పటికే విద్యుత్తు సరఫరా అవుతున్న వైర్‌ను పట్టుకోవడంతో విద్యుత్తుషాక్‌తో మృతిచెందాడు. పొలంకాడికి వెళ్లిన భర్త ఇంకా ఇంటికి రాలేదని భార్య వరిపొలం వద్దకు వెళ్లి చూడగా భర్త మృతిచెంది విఘతజీవిగా పడిఉన్నాడు. భార్య ఒక్కసారిగి కేకలు వేస్తూ రోధిస్తుండటంతో పక్కపొలాల్లో ఉన్న రైతులు అక్కడికి చేరుకుని వెంటనే విద్యుత్తు శాఖ అధికారులకు సమాచారాన్ని అందించారు. మృతుడు కుక్కల శ్రీను గ్రామంలోని రామాలయం కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలను సైతం నిర్వహిస్తున్నాడు.మృతుడికి భార్య సుజాత ఇద్దరు పిల్లలు ఉన్నారు. శ్రీను మృతిని చింతిస్తూ విశ్వహిందూ పరిషత్ మండల కార్యదర్శి పెనుగొండ సరసింహారావు సంతాపం వ్యక్తం చేశారు.

విజయ విఘ్నేశ్వర స్వామి దేవాలయంలో భక్తులకు ప్రవేశం లేదు

కొత్తగూడెం అర్బన్, ప్రభాతవార్త:

కొత్తగూడెం పట్టణంలోని విజయ విఘ్నేశ్వర ఆలయం నందు జరుగుతున్న పలు పనులవ్ల ఈ నెల 28వరకు ఆలయంలోకి భక్తులకు ప్రవేశం లేదని దేవాదాయ-ధర్మాదాయ శాఖ బుధవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ స్వామి వార్లకు నిత్య కైంకర్యములు నిరంతరం జరుగుతాయని అన్నారు. ఆలయంలో ఫినిషింగ్-డ్రైనేజీ వ్యవస్తల పనులు జరుగుతున్నాయన్నారు. భక్తులు సహకరిచాలని కోరారు. పరోక్ష సేవల కొరకు అర్చకులు 99406200, 9908008860, 9291418261, 949074352 నంబర్లను సంప్రదింవచ్చని పేర్కొన్నారు.

పాంగులేటి శ్రీనన్న క్యాంపు కార్యాలయంలో సంక్రాతి సంబురాలు

చుంచుపల్లి, ప్రభాతవార్త:

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంపుకార్యాలయంలో వేడుకలను కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మహిళలు రంగవళ్లులతో అలరించారు. పురుషులు సైతం వివిధ ఆటపాటలతో సంబురాలను జరుపుకున్నారు. ఆటల్లో పాల్గొన్న వారికి బహుమతులను సైతం అందజేసి జోష్ నింపారు. ఈ కార్యక్రమంలో తూము చౌదరి, కొత్తా శ్రీనివాస్, ఆళ్ల మురళి, నాగేంద్ర, త్రివేది, జానకి రెడ్డి, ముత్తయ్య, గంగాధర్; మోమన్‌రావు, శఖ్ఖర్, చీకటి కార్తీక్, రజాక్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ తీర్థ మహా అభియాన్

పాల్గొన్న వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షులు, ముఖ్య నాయకులు

పోచమ్మ మైదాన్, జనవరి 17, ప్రభాతవార్త

అయోధ్యలో శ్రీ రామచంద్రుని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా దేశంలో వారం రోజుల పాటు ప్రతి గ్రామం, నగరం, పుణ్య క్షేత్రాలు, మతపరమైన పర్యాటక ప్రదేశాలు, దేవాలయాలు ఆస్పత్రులు, పాఠశాలలు, రోడ్లు, వీధులు, బహిరంగ ప్రదేశాలను శుభ్రం చేయాలని భారత ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. ఈ మేరకు తీర్థ మహా అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం వరంగల్ చౌరస్తాలో ఆకారపు వారి అత్యంత ప్రాచీన ప్రసిద్ధి గాంచిన స్వయంభువుగా వెలసిన కాశీ విశ్వేశర స్వామి ఆయలయాన్ని శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండెటి శ్రీధర్, బిజెపి జిల్లా నాయకులు గంట రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెండింగులో ఉన్న అభివృద్ధి పనులు పూర్తిచేయాలి

గార్ల, జనవరి17 ప్రభాతవార్త:

గార్ల, దోర్నకల్ మండలాలకు చెందిన అనేక సంవత్సరాలుగా పెండింగులో ఉన్న అభివృద్ధి పనులకు సంబందించిన బిల్లులు విడుదలచేసి పనులు పూర్తిచేయాలని కాంగ్రేస్‌పార్టి సీనియర్ నాయకులు రావూరి వెంకట్రామయ్య కోరారు. పెండింగులో ఉన్న పనులు పూర్తి చేయాలని కోరుతు దోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు. ప్రభుత్వ ఛీవ్‌ఐప్ రామచందర్‌నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పూలమాలలు, శాలువాలతో సన్మానించి వినతి పత్రం అందించి కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు రెండు మండలాలకు చెందిన పెండింగు అభివృద్ధి పనులు రోడ్లు, చెక్‌డ్యాములు, హెలెవల్ బ్రిడ్జినిర్మాణం, జీవంచిపల్లి నుండి బుద్దారం తండా వరకు రోడ్డు, చెక్‌డ్యాం సౌకర్యం, రాంపురం, మద్దివంచ, గొల్లచర్ల, కురవి వైపుగా రోడ్డు సౌకర్యములు, గార్ల రాంపురం పాఖాలయేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం, సీతారాంప్రాజెక్టు రైతుల భూముల పెండింగులో ఉన్న బిల్లులు, బుద్దారం, దోర్నకల్‌కు కలుపుతు ఉన్న రోడ్ల సౌకర్యాలు తదితర సమస్యలు పెండింగులో ఉన్నాయని వెంటనే పరిశీలించి అమలు అయ్యేవిధంగా ప్రభుత్వంతో కృషి చేయాలని ఆయన కోరారు. ఈవిషయమై ఎమ్మెల్యే స్పందించి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యతో చిర్చించి సలహా మేరకు వరంగల్, ఖమ్మంజిల్లాల మంత్రులను కలిసి పెండింగులో ఉన్న అభివృద్ధి పనులు కొనసాగేటట్లు తనవంతు కృషి చేస్తానని సానుకూలంగా స్పందించారని సీనియర్ నాయకులు వెంకట్రామయ్య తెలిపారు. ఈకార్యక్రమంలో మోహన్‌రావు, రైతులు, నాయకులు, ప్రముఖులు, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

గ్రామ అభివృద్ధి యూత్‌కమిటి ఏర్పాటు

గార్ల, జనవరి17 ప్రభాతవార్త:

గ్రామం అన్నిరంగాల్లో అభివృద్ధియే లక్ష్యంగా మండల పరిధి మద్దివంచ గ్రామంలో పార్టిలకు అతీతంగా మద్దివంచ నూతన యూత్ కమిటిని ఎన్నుకున్నారు. మంగళవారం గ్రామంలోని యువత సమావేశమై నూతనంగా ఎన్నుకున్న యూత్ కమిటిలో అద్యక్షులుగా తోకల వెంకటేష్, ముఖ్య సలహాదారులు చిర్ర రామకృష్ణ, ఉపాద్యక్షులుగా కుషిని పవన్‌కుమార్, ఇరుగు వినోద్‌కుమార్, సయ్యద్ జలీల్‌పాష, లక్కం వినయ్‌కుమార్, బైరోజి భాస్కరాచారి, దూపాటి సంతోష్, చిర్ర రఘు, కార్యదర్శులుగా ఆరుద్ర రమేష్, మహ్మద్ ఆఫీజ్, ఇరుగు వెంకటేష్, గౌని ప్రసాద్, క్రమశిక్షణ కమిటి మెంబర్లు బొడ్డు రమేష్, ముంగి సాయికుమార్, బాణోత్ వెంకటేష్, ఇరుగు నాగరాజు, సభ్యత్వ కమిటిగా ఇరుకు అనిల్, దబ్బా నాగరాజు, బైరోజ్ వీరభద్రచారి, చల్లా మనోజ్‌కుమార్, బండి సాయికుమార్, సలహాకమిటి మెంబర్లు సోమ్, చిర్ర తిరుమలరావు, మాగం లోకేష్, మునగాల మహేష్,లను ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా నూతనంగా ఎంపికైన యూత్‌అద్యక్షులు తోకల వెంకటేష్‌మాట్లాడుతు గ్రామంలోని ప్రధాన సమస్యలు, ప్రజలు తీవ్రంగా ఎదుర్కోంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం మావంతు కృషి చేసి గ్రామఅభివృద్ధికి తోడ్పడుతామన్నారు.

గోదాదేవి రంగనాధస్వామి కళ్యాణమహోత్సవం

మహబూబాబాద్‌రూరల్,జనవరి17,ప్రభాతవార్త

మండలంలోని రెడ్యాల గ్రామంలో స్థానిక సర్పంచ్ వెన్నం శ్రీకాంత్‌రెడ్డి-బిందు దంపతుల ఆధ్వర్యంలో గోదాదేవి రంగనాధస్వామి కళ్యాణ మహోత్సవాన్ని గ్రామంలో మూడవసారి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు వేదమంత్రోచ్చరణల నడుమ కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామస్థులు, రైతులు పాడిపంటలతో సంమృద్ధిగా ఉండాలని వేడుకున్నట్లు వెన్నం శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. గ్రామస్థులు, ప్రముఖులు ఆనందోత్సవాలతో, భక్తి శ్రద్ధలతో ఉత్సాహంగా పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఈ కళ్యాణోత్సవానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్‌లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వల్లూరి కృష్ణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు వంటికొమ్ము యుగందర్‌రెడ్డి, మరిపెడమండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీర్‌రెడ్డి, సురేందర్, స్వర్ణలత,బొడ్డుపెల్లి ఉపేందర్, మంగిలాల్, జిల్లా, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నూతన ఎస్సైని కలిసిన బిఆర్ఎస్ నాయకులు

ఐనవోలు,ప్రభాతవార్త

ఐనవోలు నూతన ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన గైకడి అనిల్‌కుమార్‌ను మండల బిఆర్ఎస్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఎస్సైని కలిసిన వారిలో మండల కో ఆప్షన్ మెంబర్ గుంషావలీ,దర్గా సొసైటీ వైస్ చైర్మన్ మాదాసి బాబు,ఆత్మ డైరెక్టర్ కట్కూరి రాజు,తదితరులు ఉన్నారు.

బాధితునికి రూ.1.25లక్షల చెక్కు అందించిన ఎమ్మెల్యే

ములకలపల్లి, జనవరి 17 ప్రభాతవార్త :

ములకలపల్లి మండలంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బుధవారం పర్యటించారు. తొలుత మండల పరిధిలోని పాత గంగారం గ్రామానికి చెందిన కుంజా దీపక్ నివాసానికి వెళ్లారు. ఇటీవల కాలు విరగడంతో ఎన్నికల సమయంలో అతనికి జైపూర్ కృత్రిమ కాలు అమర్చడానికి అయ్యేందుకు సాయం చేస్తానని మాట ఇచ్చి ఆ మాటను బుధవారం నిలబెట్టుకున్నారు. ఆ బాధితునికి రూ.1.25లక్షల చెక్కును కాలు ఖర్చు నిమిత్తం అందజేశారు. అనంతరం సుబ్బనపల్లిలో దుబ్బా సురేష్, లలిత దంపతుల కుమార్తె పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారిని అక్షితంలు వేసి ఆశీర్వదించారు. అలాగే ఓ

సూర్య దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి, సర్పంచ్‌లు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజావసరాల పనుల్లో జాప్యం తగదు

-వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రియాంక అల

కొత్తగూడెం, ప్రభాతవార్త:

ప్రజావసరాల కోసం చేపట్టిన అభివృద్ధి పనుల్లో ఎటువంటి జాప్యం చేయరాదని వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అల అన్నారు. బుధవారం ఐడిఓసీ సమావేశ మందిరంలో అటవీ, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ, ఇరిగేషన్ వ్యవసాయ, విషన్ భగీరథ, విద్యుత్తు, మున్సిపల్ కమిషనర్లతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ మేరకు జిల్లాలో తరుగుతున్న ఆయా శాఖల పనివివరాలను పనుల ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, విద్యుత్తు సౌకర్యల కల్పన, గిరివాకాసం బోర్లు తదితర పనులకు జిల్లా స్థాయి కమిటీ ఆమోదించినట్లు తెలిపారు. అటవీశాఖ ప్రాంతంలో జరుగుతున్న ఇట్టి పనులకు సంబందించి అటవీశాఖ అధికారులు ఎటువంటి ఆటంకం కల్పించొద్దని సూచించారు.మంజూరైన పనులకు సంబందించి ఆయా శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని ఆదేశించారు.పనుల్లో ఎటువంటి సమస్యలు తలెత్తిన వెంటనే తన దృష్టికి తీసుకురావాలని పననులను మాత్రం నిలిపివేస్తే సహించేది లేదన్నారు. పెండింగ్‌వద్ద పెండింగ్ ఉన్న అనుమతులు యోక్క వివరాలను వెంటనే అందజేయాలన్నారు. జూలురుపాడు, లక్ష్మిదేవి మండలాల్లో గిరివికాసం బోరు బావులకు వెంటనే విద్యుత్తు సౌకర్యం కల్పించాలని విద్యుత్తు సబ్ స్టేషన్ల నిర్మాణానికి వెంటనే స్థలాలను కేటాయించాలని తహసిల్దార్‌లకు సూచించారు. బోరు బావులు లేక ఇబ్బందులు పడుతున్న అటవీ అనుమతులు లేని మంచినీటి సమస్యలో ఇబ్బందులు పడుతున్న గ్రామాల వివరాలను గుర్తించి మంచినీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు. సెల్ ఫోన్ సిగ్నల్స్ అందకుండా ఇబ్బందులు పడుతున్న గ్రామాలను, ప్రాంతాలను వెంటనే గుర్తించి సెల్ నిర్మాణాలకు అవసరమైన భూమి సేకరన పనులను సైతం వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఐటీడీ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకై అవసరమైన అటవీభూముల అనుమతులకు సంబందించిన ప్రతిపాదనలను ఐటీడీఏకు పంపించాలని సూచించారు. అటవీ భుముల్లో పనులు చేసేందుకు తప్పనిసరిగా జిల్లా స్థాయి కమిటీ ఆమోదించాల్సిన అవసరముందని అన్నారు. చేపట్టిన పనులకు సంబందించి అటవీశాఖ అధికారులతో పాటు సంబందిత శాఖ అధికారులు సమన్వయంగా ముందుకు సాగాలన్నారు. అటవీ పోడుపట్టాలున్న రైతులు ఫాపాయిల్ పంటల సాగుకు బోరుబావులు, విద్యుత్తు సరఫరాకు అందరూ సమన్వయంతో పాల్గొని ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి కిష్టా గౌడ్, అదనపు కలెక్టర్లు రాంబాయి, మధుసూదన్, ఆర్‌అండ్ బిఈఈ భీంలా, వ్యవసాయ అధికారి అభిమన్యుడు, డీపీఓ రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించి దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలి

పాల్వంచ, ప్రభాతవార్త:

యువత దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలంటే క్రీడలపట్ల ఆసక్తిని పెంచుకుని నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలనీ డీసీఎంఎస్ చైర్మన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచపరిధిల్లో రాజాపురంలో వజ్జా వెంకటేశ్వర్లు తాటి సమ్మయ్యల జ్ఞాపకార్థం ఐదురోజులపాటు కొమరం భీమ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు ఆయన బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవడమేకాకుండా ఉత్తమ ప్రతిభ కనబరిస్తే రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేన్లు ఉంటాయన్నారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల జ్ఞాపకశక్తి పెరిగి చదువులో రాణిస్తారన్నారు. మొదటి బహుమతిగా పుల్లాయిగూడెం, రెండవ స్థానం ఆర్గనైజింగ్ క్రగాడా జట్టు, మూడవ స్థానంలో చింతపంటిగూడెం నిలిచిందని ఆర్గనైజర్లు తెలిపారు. మొదటి బహుమతిగా జ్ఞాపికతోపాటు రూ.15116, ద్వితయస్థానంలో నిలిచిన జట్టుకు రూ.10116, తృతియ స్థానంలో నిలిచినజట్టుకు రూ.5116 అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జాలే జానరెడ్డి, మాజీ జడ్పీటీసీ యర్రదం శ్రీట్టి ముత్తయ్య, సర్పచ్ బొర్రా వీరకుమారి, ఎంపీటీసీ అచ్చా శోభారాణి, నాయకులు కలీత చంచయ్య, కట్టా సోమయ్య, వాసం రాములు, ఎస్కే.అంకుశ్, ఖాసీం, కల్తీ ఆదినారాయణ, బొబ్బిశెట్టి, శ్రీనివాసరావు, నిర్వాహకులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారంలో వార్తకు ప్రత్యేక స్థానం

కొత్తగూడెం, ప్రభాతవార్త:

ప్రజల సమస్యల పరిష్కారంలో వార్తకు ప్రత్యేక స్థానం ఉందని ఎస్కెటి కన్‌స్ట్రక్షన్ మేనేజింగ్ డైరక్టర్ క్రాంతి అన్నారు. బుధవారం ఆయన చాంభర్‌లో నూతన సంవత్సర వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. పత్రికా రగంలో వార్త తెలుగు దినిపత్రిక ప్రత్యేక స్థానం కల్పించుకుని ముందుకు సాగుతుందన్నారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కథనాలను ప్రచురిస్తూ తన కలం ద్వారా ప్రజల సమస్యలను బయలకు తీసుకొస్తుందని అన్నారు. ఈ సందర్భంగా వార్తల సేకరణకై శ్రమిస్తున్న విలేకరులను ప్రశంసించారు. అధికారుల, ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తూ సత్వర పరిష్కారానికై కృషిచేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్తు స్టాఫ్ రిపోర్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ ఆకస్మిక తనిఖీ

కొత్తగూడెం క్రైం ప్రభాతవార్త :

కొత్తగూడెం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ రోహిత్ రాజు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో పలు రికార్డులను పరిశీలించి కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా స్టేషన్ పరిధిలో అన్ని ప్రదేశాల్లో నిరంతరం పెట్రోలింగ్ ,బ్లూకోల్ట్స్ సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఉండాలని అధికారులకు సూచించారు. క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్ష పడేలా బాధితులకు న్యాయం చేకూర్చేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

వృత్తితోపాటు క్రీడాల్లోనే రాణిస్తేనే మానసికంగా బలపడుతాం

పాల్వంచ, ప్రభాతవార్త:

వృత్తితోపాటు క్రీడల్లో రాణిస్తేనే మానసికంగా బలంగా ఉంటామని చీఫ్‌ఇంజినీర్ ఎం.ప్రభాకర్‌రావు అన్నారు. ఈ నెల 9-11వ తేదీల్లో పాల్వంచలో కేటీపీఎస్ 7-వ స్టేజీ స్పోర్ట్స్ కౌన్సిల్ టీఎస్ జెన్కో ఇంటర్ కౌన్సిల్ ఆధ్వర్యంలో టీఎస్‌జెన్కో స్టేట్ ఇంటర్ ప్రోజెక్ట్స్ ఫుట్‌బాల్, బాల్‌బ్యాట్మింటన్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ క్రీడాపోటీల్లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన కేటీపీఎస్ -5,6వ దశల జట్ల కెప్టెన్ డి.సతీశ్, వైస్‌కెప్టెన్ శ్రీ మంగులాల్‌తోపాటు జట్టు క్రీడాకారులను ఛీఫ్ ఇంజినీర్ ఎం.ప్రభాకర్‌రావు కార్యాలయంలో ఘనంగా శాలువాలు పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఛీఫ్ ఇంజినీర్ ప్రభాకర్‌రావు మాట్లాడుతూ వృత్తిలో ఎదురయ్యే మానసిక ఇబ్బందులు, ఒత్తిడిని తగ్గించేందుకు నిత్యం క్రీడలలో పాల్గొనేవారు ఉపశమనం పొందుతారన్నారు. మానసికంగా ఎంతో ధృఢంగా ఉంటారని ఎటువంటి ఇబ్బందులనైనా ఎదుర్కొంటారన్నారు. ఈ కార్యక్రమంలో కేగాపాఎస్ 5,6 దశల స్పోర్ట్స్ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ ఎస్ఈసివిల్ మోక్షవీర్, ఎస్ఈ/ఏడీఎమ్ వి.వెంకటేశ్వర్లు, స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ/ట్రెజరరీ టి.వీరస్వామి, వైటీఎంకే రాజు వెల్ఫేర్ ఆఫీసర్ పాల్గొన్నారు.

వెంకటరాయయ్య మృతి బాధాకరం

జూలురుపాడు, ప్రభాతవార్త:

సీపీఐ సీనియర్ నాయకులు ఊడల వెంకటరామయ్య మృతి పార్టీకి తీరనిలోటని సిపిఐ మండల కార్యదర్శి జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ సిపిఐ మండల కార్యదర్శి గెండె పిన్ని వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా వెంకటరామయ్య భౌతికకాయాన్ని వారు సందర్శించి నివాళులర్పించారు. వెంకటరామయ్య మృతితో పార్టీకి తీవ్రనష్టమన్నారు. అనంతరం వారి కుటుంబసభ్యులకు పార్టీ అండగా నిలుస్తుందని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లంకి మధు, చింత స్వరాజ్‌రావు, యాస రోశయ్య కొట్టే శ్రీను, ఏఐఎఫ్ మండల కార్యదర్శి చాండ్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

మొక్కులు తీర్చుకున్న వారి మెడకు ఐటిడిఎ వర్కులు

సిఎం ప్రకటనతో ఖంగు తిన్న కాంట్రాక్టర్లు

డబ్బూ పోయి శనీ పట్టినట్లేనా

మొదలుకానీ వాటిని ఆపేస్తారా

రూ.10కోట్లకు పైగా వర్కులు త్రిశంకు స్వర్గంలో

నాణ్యతా ప్రమాణాలు ప్రశ్నార్థకం

అశ్వారావుపేట-ప్రభాతవార్త

ఐటిడిఎ వర్కులు డిఫెన్స్‌లో పడ్డాయి. ముందుగానే ముడుపులు సమర్పించుకుని మరీ కొనుక్కున్న ఈ పనులకు కాంగ్రెస్ సర్కార్ చెక్ పెట్టింది. టెంకాయ కొట్టని వాటన్నింటినీ, ఆపేయాలని స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ మధ్యన ప్రకటించడంతో ప్రధానంగా అశ్వారావుపేట-దమ్మపేట మండలాల్లో సమీకృత గిరిజనాభివృద్ధి శాఖకే దెబ్బ తగిలినట్లు గుసగుసలు వినిపించడమే కాదు.,ఇది నిజం కూడా. అశ్వారావుపేట మండలాన్ని పరిశీలిస్తే, మొన్నటి ఎన్నికల ముందు మల్లాయగూడెం-అనంతారం రోడ్, మల్లాయగూడెం-బిల్లడుగూడెం, మల్లాయగూడెం-తాటినాగులగుంపు, నందిపాడు-నందిపాడు గుంపు, ఈ గ్రామాలను కలుపుతూ పనులు మంజూరు ఇచ్చారు. వీటివిలువ గరిష్ఠంగా రూ.5కోట్లు కాగా, 4.9శాతం ఎక్సెస్ పడినట్లు తెలుస్తున్నది. మనకు ప్రత్యక్ష ఆధారాలుండవు గానీ.,నాటి అగ్రజులకు పెద్దఎత్తున ముడుపులు చెల్లించుకుని మరీ బహిరంగ మార్కెట్‌లో కొనుగోలు చేసినట్లు తీవ్రస్థాయిలో ఆరోపణలు వెల్లువెత్తాయి. అందుకు సాక్ష్యాలుండవని ఇప్పుడే చెప్పుకున్నాం. అగ్రజులతో పాటుగా ప్రభుత్వ శాఖల ప్రధానాధికారులకూ ముందస్తు పర్సంటేజీలూ తప్పలేదనే ప్రచారం పెద్దఎత్తున సాగింది. ఎక్సెస్ పెట్టినందుకు ఆ మందం అంచనాల్లోనే (ఎస్టిమేషన్స్) కలిపేశారని కూడా చెబుతున్నప్పటికీ, ఇలా వీలుండదని కొందరు కాంట్రాక్టర్లు ఖండిస్తున్నారు. ఎందుకంటే ప్రతీ వస్తువుకీ బయట మార్కెట్‌లో నిర్ణీత ధరలు ఉంటాయికాబట్టి, వాటిని ఇతోధికంగా పెంచేయడం అంత తేలిగ్గా వీలుకాదని వారి వాదన. కానీ ఇంజనీర్లు తలచుకుంటే కానిదేమీ లేదని, ఏదో సందుచేసి ఎక్సెస్ లు పురమాయించేస్తారని మరికొందరు అంటుంటారు. ఏదిఏమైనా గానీ, ఇన్ని సర్దుబాట్ల మధ్యన ఇక ఆ వర్కుల నాణ్యత ఎలా ఉంటుందో.,ప్రజలే ఆలోచించుకోవచ్చు. కాగా ముఖ్యమంత్రి రేవంత్ ఇచ్చిన తాజా ప్రకటనతో కాంట్రాక్టర్లు ఖంగు తిన్నారు. టెంకాయ కొట్టని పనులను ఆపేయాలనేది దాని సారాంశం. అశ్వారావుపేట మండలంలో ఈ రహదారుల నిర్మాణం ఇంకా మొదలుకాలేదు. టెండర్లు పూర్తయి, అగ్రిమెంట్లు మీద ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో ఇంతా ఖర్చుపెట్టిన కాంట్రాక్టర్లు ఊరుకుంటారా న్యాయ పోరాటం చేస్తారా అనేదే ఇప్పుడు తేలాల్సిన అంశం. సాధ్యమైనంత వరకూ ఈ దారిలో వెళ్ళరు. సందు చేసుకుని అధికారపార్టీ పెద్దలను ప్రసన్నం చేసుకోక తప్పేలా లేదు. ఏం జరుగుతుందో చూడాలి. ఇక దమ్మపేట మండల పరిస్థితిని పరిశీలిస్తే మందలపల్లి-గాంధీనగర్ (బిటి), మందలపల్లి-సబ్‌స్టేషన్ (బిటి), గొల్లగూడెం-లంకాలపల్లి (బిటి), గుత్తావారిగూడెం-గంగులగూడెం (బిటి), చిల్లగుంపు-లింగాలపల్లి(బిటి), ఆర్‌అండ్‌బిరోడ్-మల్లారం (బిటి) ఈ పనులు ప్రగతిలో ఉన్నాయి. అందువల్ల వీటిని ఆపడం కుదరదు. ఇవన్నీ కలిపి రూ.10కోట్లు. వెట్‌మిక్స్ స్టేజ్‌లో ప్రోగ్రస్ ఉంది. అనేక చోట్ల కల్వర్టులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇవన్నీ పూర్తయితే అప్పుడు డాండర్ పోర్షన్. ఇదే విధంగా నియోజకవర్గంలోని మరికొన్ని మండలాల్లో కూడా ఆర్‌అండ్‌బి తదితర శాఖల పనులు చాలా పెండింగ్‌లో ఉన్నాయి.

విద్యార్థులకు యూనిఫాంలు కుట్టుటకు దర్జీల నుండి టెండర్ల ప్రక్రియ పూర్తి

భద్రాచలం, ప్రభాతవార్త:

ఐటీడీఏ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న తెలంగాణ ఏకలవ్య మోడల్ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులకు చదువుతోపాటు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ అన్నారు. బుధవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో ప్రాజెక్ట్ అధికారి ప్రతిక్ జైన్ ఆదేశాల మేరకు, ఏకలవ్య మోడల్ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులకు చక్కటి విద్యతో పాటు వారికి ఆశ్రమ పాఠశాల, గురుకుల పాఠశాలల పిల్లలతో సమానంగా అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు యూనిఫామ్ కుట్టుటకు ఇప్పించడం కొరకు టెండర్ల ద్వారా గురుకులం ఆర్‌సిఓ వెంకటేశ్వరరాజు, కమిటీ సభ్యుల సమక్షంలో ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ఈరోజు నిర్వహించిన టెండర్లలో కమిటీ సభ్యుల సమక్షంలో తక్కువ రేటు కోడ్ చేసిన ఏజెన్సీలకు ఈ సామానులు సరఫరా చేసే బాధ్యత అప్పగించడం జరిగిందని అన్నారు. మొత్తం ఎనిమిది ఏకలవ్య మోడల్ పాఠశాలలో చదివే పిల్లలకు ఈ యొక్క సామాన్లు అతి త్వరలో పిల్లలందరికీ అందే విధంగా సరఫరా చేస్తామని, సంబంధిత ప్రిన్సిపాల్‌లు ఏ పాఠశాలలో ఎంతమంది పిల్లలు చదువుతున్నది, వాటి యొక్క వివరాలు వెంటనే కమిటీ సభ్యులకు, గురుకులం ఆర్సిఓ కార్యాలయానికి పంపించాలని, టెండర్ దారులు సాధ్యమైనంత తొందరగా శాంపిల్స్ ప్రకారము కమిటీ సభ్యులకు చూపిన సామాన్లను మాత్రమే సరఫరా చేయాలని, వస్తువులు ఏమైనా నాసిరకంగా ఉన్నట్లు సంబంధిత ప్రిన్సిపాల్‌లు ద్వారా ఫిర్యాదులు వస్తే సంబంధిత ఏజెన్సీ దారుల యజమానులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇక ముందు ఎప్పుడూ ఎక్కడ టెండర్లు దాకాలు చేయకుండా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. టెండర్ ప్రక్రియలో చూపిన సామాన్లు కమిటీ సభ్యులు ఆమోదించిన తర్వాతనే, టెండర్‌దారులు తక్కువ రేటుకు కోడ్ చేసిన వారికి ఈ యొక్క సామాన్లు సరఫరా చేసే బాధ్యత కమిటీ సభ్యులు ఆమోదించిన తర్వాతనే ఒప్పుకోవడం జరిగిందని, ఎటువంటి పొరపాట్లు దొరలకుండా పారదర్శకంగా అందరి సమక్షంలోనే ఈ ప్రక్రియ కొనసాగిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏటీడీఓ రూప దేవి, ఈఎంఆర్ఎస్ చర్ల ప్రిన్సిపాల్ శకుంతల, కార్యాలయం పర్యవేక్షకుడు కృష్ణార్జునరావ్, ఖమ్మం, భద్రాచలం ఏజెన్సీ యజమానులు, కార్యలయం సిబ్బంది చంటి, గణేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశాలకై విద్యార్థుల నుండి దరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం ప్రభాతవార్త:

2024 విద్యా సంవత్సరంలో తెలంగాణ సాంఘిక, గిరిజన, బీసీ సంక్షేమ శాఖ జనరల్ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి(5 టీజీ సెట్ 2024) ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంగ్లీష్ మీడియం ప్రవేశాలకు 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు జనవరి 20 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన అన్నారు. ఇందుకు సంబంధించి ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉంటుందని, అర్హత ఆసక్తిగల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా రూ.100 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెఇపారు. ఈ ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని గురుకులాల్లో మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయిస్తారని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి టి.వెంకటేశ్వరరాజు తెలిపారు.

ఆటల పోటీలు అభినందనీయం

-పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 17 :

ఆటల పోటీలు నిర్వహించుకోవడం అభినందనీయం అని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం రాత్రి మణుగూరు మండల కేంద్రంలోని కూనవరం గ్రామంలో ఆదివాసీ కోయ దొరల ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి పండుగ సందర్భంగా ఆటల పోటీల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఉత్సాహంగా క్రీడా పోటీలు నిర్వహించుకోవాలన్నారు. తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని అన్నారు. తొలుత గ్రామస్తులు ఎమ్మెల్యే పాయంకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవోను కలిసిన బీటీపీఎస్ రైల్వేలైన్ భూ నిర్వాసితులు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 17 :

మణుగూరు మండలం విప్పల సింగారం గ్రామానికి చెందిన బీటీపీఎస్ రైల్వే లైన్ భూ నిర్వాసితులు బుధవారం భద్రాచలం ఆర్డీవోను భూ నిర్వాసితులు కలిసి తమ సమస్యలపై చర్చించి తమకు న్యాయం చేయాలని కోరారు. భూ సేకరణ చట్టం ప్రకారం ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, ఉద్యోగం ఇవ్వాలని, రైల్వేలైన్ నిర్మాణంలో భూమి కోల్పోయినవారికి భూమికి బదులు మరో చోట భూమి ఇవ్వాలని, మెరుగైన ప్యాకేజీ ఇవ్వాలని ప్రధాన డిమాండ్లను ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోడె బుచ్చరాములు, సోడె వెంకటేశ్వర్లు, రామచంద్రు, పాల్వంచ నాగేశ్వరరావు, శ్రీను, రవికుమార్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 19న నలుగురు మంత్రులు రాక

-డిప్యూటీ సీఎం భట్టితోపాటు తుమ్మల, ఉత్తమ్, పొంగులేటిల పర్యటన

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 17 :

ఈ నెల 19న పినపాక నియోజకవర్గంలోని అశ్వాపురం మండలానికి నలుగురు మంత్రులు రానున్నారు. ఈ పర్యటనలో భాగంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు ప్రత్యేక హెలికాప్టర్‌లో అశ్వాపురం మండలంలోని బీజీ కొత్తూరు హెలిప్యాడ్‌కు రానున్నారు. ఈ నెల 19న ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని బేగంపేట్ ఏయిర్‌పోర్టు నుండి బయలుదేరి 11:10 నిమిషాలకు అశ్వాపురం మండలం బీజీ కొత్తూరు గ్రామం వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడి నుండి బయలుదేరి సీతారామ బ్యారేజీ, సీతారామ ప్రాజెక్టులను సందర్శించి బ్యారేజీ, ప్రాజెక్టు నిర్మాణ పనులను పరిశీలించనున్నారు. అనంతరం సమయం 3:30 గంటలకు సాయంత్రం తిరిగి హైదరాబాద్ బయలు దేరివెళ్లనున్నారు.

ప్రేక్షకుల కళ్ళల్లో కారం

-పేరుకే ఆన్‌లైన్ ... అంతా పక్కదారే
-టిక్కెట్ల విక్రయాల్లో నిర్వహకుల వింత జిమ్మిక్కులు
-సామాన్యుడికి దరి చేరని సినీ వినోదం
-కంపు కొడుతున్న మరుగుదొడ్లు .. పార్కింగ్ పేరుతో దోపిడి
-తనిఖీలు గాలికి వదిలేసిన ప్రభుత్వ యంత్రాంగం
-పట్టించుకోని ప్రభుత్వ పర్యవేక్షణ అధికారులు

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం పవిత్రపుణ్యక్షేత్రం కావడంతో నిత్యం వందలాది మంది భక్తులు విచ్చేస్తుంటారు. అదేవిధంగా పర్యాటక కేంద్రంగాను గుర్తింపు పొందడంతో అనేకమంది యాత్రికులు భద్రాచలం పర్యటనకు మక్కువ చూపిస్తుంటారు. ఈ నేపథ్యంలో సినీ వినోదం కూడా పొందుదామని నిర్ణయించుకుంటారు. వారితో పాటు స్థానికులు సైతం సినీ వినోదంపై ఆసక్తి కనపరుస్తుంటారు. వీరి వినోదాన్ని వ్యాపారంగా మలుచుకునేందుకు సినిమా థియేటర్ల నిర్వహకులు నిలువు దోపిడికి సైతం పాల్పడుతున్నారని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పండుగ సందర్భంగా సినిమా థియేటర్‌లలో నూతన సినిమాల విడుదల జరుగుతున్నాయి. అయితే నూతన సినిమాల విడుదల సందర్భంగా ఇక్కడి సినిమా థియేటర్‌లు యాజమాన్యాలు మూడు పువ్వులు .. ఆరు కాయలుగా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని, పేరు పొందిన సినిమా హీరోలు నటించిన సినిమా విడుదల అయ్యిందంటే టిక్కెట్ల రేట్లను ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అమాంతం పెంచేస్తూ నామమాత్రంగా ఆన్‌లైన్‌లోను, టిక్కెట్ల కౌంటర్‌లోను విక్రయిస్తూ అధిక

భాగం వారి అనుచరుల ద్వారా బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుని అక్రమ ధనార్జనకు పూనుకుంటున్నారని సినీ ప్రేమికులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా అనేకమంది ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు తమ కుటుంబంతో కలిసి సరదాగా సినిమాకు వెళ్దామంటే వెళ్ళలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. సినిమా ప్రేక్షకులను, సినీ హీరోల అభిమానులను నిలువునా థియేటర్‌ల నిర్వాహకులు దోచుకుంటున్నారని, గుంటూరు కారం సినిమాతో సినిమా థియేటర్ల నిర్వహకులు ప్రేక్షకుల కళ్ళల్లో కారం కొడుతున్నారని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక్కడ ఎప్పుడు ఏ కొత్త సినిమా విడుదల అయినా ప్రేక్షకులను నిలువునా దోచుకుంటున్నారని, పండుగలు వస్తే కుటుంబంతో కలిసి సినిమా థియేటర్‌కు వెళ్ళి సినిమా చూద్దామంటే భయమేస్తుందని, సినీ వినోదం దరి చేరనివ్వకుండా చేస్తున్నారని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సినిమా టిక్కెట్లు, తినుబండారులపై అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, అంతేకాకుండా థియేటర్‌ల నిర్వహకులు వాహనదారులకు ఉచిత పార్కింగ్ సదుపాయం కల్పించాల్సి ఉండగా పార్కింగ్‌కు సైతం అదనంగా వసూలు చేస్తున్నారని పలువురు మండిపడుతున్నారు. ఇలా ప్రేక్షకులను, సినీ హీరోల అభిమానులను టార్గెట్‌గా చేసుకుని దొరికిన చోట నిలువునా దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

-టిక్కెట్ల విక్రయాల్లో నిర్వహకుల వింత జిమ్మిక్కులు

టిక్కెట్ల విక్రయాల్లో థియేటర్‌ల నిర్వహకులు పలు వింత జిమ్మికులకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారికి టిక్కెట్లపై, తినుబండారాలపై, పార్కింగ్‌లపై అధికంగా డబ్బులు వసూలు చేసినా అవి సరిపోవు అన్నట్లుగా మరో కొత్త వసూళ్ళకు తెర లేపుతున్నారని సామాన్య ప్రేక్షకులు దుయ్యబడుతున్నారు. టిక్కెట్ కౌంటర్‌లలో పూర్తి స్థాయిలో టిక్కెట్లు విక్రయించకుండా, సగం మాత్రమే అమ్మి మిగతావి వారి మనుషులతో బ్లాక్‌లో అమ్మిస్తున్నారనే ఆరోపణలు సైతం లేకపోలేదు. అనేకమంది సినిమా హీరో అభిమానులు తమ అభిమాని సినిమాను ఫస్ట్ డే ఫస్ట్ షో చూడాలనే ఉత్సాహంతో నిద్రాహారాలు, తిండి తిప్పలు మాని థియేటర్‌ల ముందు బారులు తీరుతారు. క్యూలైన్‌లలో గంటల తరబడి పోరాడి చివరిగా కౌంటర్ వద్దకు రాగానే టిక్కెట్లు అయిపోయాయనే సమాధానం చెప్పడంతో యువత నిరుత్సాహంతో వెనుతిరుగుతున్నారు. అదే సమయంలో మరికొందరు బయట బ్లాక్‌లో టిక్కెట్లను అధిక ధరలకు విక్రయించడం చూడడంతో విస్మయానికి గురవుతున్నామని మండిపడుతున్నారు.

-కంపు కొడుతున్న మరుగుదొడ్లు .. పార్కింగ్ పేరుతో దోపిడి

సినిమా చూడడానికి విచ్చేస్తున్న సినీ ప్రేమికుల జేబులు ఖాళీ చేస్తున్న థియేటర్ యజమానులు కనీసం ప్రేక్షకుడికి సరైన వసతులతో కూడిన మరుగుదొడ్ల సదుపాయం కల్పించడం లేదని, మరుగుదొడ్లకు వెళ్తే భరించలేనంత దుర్వాసన వెదజల్లుతున్నాయని సినీ ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా అభిమాన హీరో సినిమాను చూద్దామని కొండంత ఆశతో ఆనందంతో థియేటర్‌కు వెళ్ళినా ప్రేక్షకులపై థియేటర్‌ల సిబ్బంది భౌతికదాడులకు పాల్పడుతూ అనేకమందిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వాహనాలు పార్కింగ్ సమయాల్లోను ఇష్టారాజ్యంగా టోకెన్‌ల వ్యవహారం నడుపుతూ పార్కింగ్ వాహనాల రక్షణ గాలికి వదిలేస్తున్నారని, ఇదేమిటి మా వాహనం డ్యామేజీ అయ్యిందని ప్రశ్నిస్తే వారిపై సిబ్బంది దుర్భాషలతో దాడులకు దిగి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ప్రేక్షకులు ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా థియేటర్‌ల యాజమాన్యం సిబ్బంది దురుసు ప్రవర్తనను అదుపు చేయాల్సి ంది పోయి

ప్రోత్సహిస్తున్నారని, వీటిపై ప్రభుత్వ అధికారులు పర్యవేక్షించి ఆహ్లాదకరమైన వాతావరణంలో సినీ ప్రేమికులకు వినోదం అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

-తనిఖీలు గాలికి వదిలేసిన ప్రభుత్వ యంత్రాంగం

రాను రాను సినిమా థియేటర్ల నిర్వహకుల ఆగడాలకు అంతులేకుండా పోతున్నా సంబంధిత శాఖల ప్రభుత్వ అధికారులు కానీ అటువైపుగా కన్నెత్తి చూడడం లేదని సామాన్యులు ఆవేదన చెందుతున్నారు. పిల్లలతో కలిసి సినిమాకు వస్తే విశ్రాంతి సమయంలో వారికి ఖచ్చితంగా తినుబండారాలు కొనాల్సి ఉంటుందని, కాని వారికి నచ్చిన తినుబండారాలు బయట రేటు కంటే రెండింతలు అధికంగా వసూలు చేస్తున్నారని, ఇదేమిటి అని అడిగితే దాడులకు సైతం పాల్పడుతున్నారని, ముఖ్యంగా ప్రేక్షకుల పట్ల సక్రమంగా నడుచుకోవడం లేదని వాపోతున్నారు. ఇష్టమైతే కొనుక్కో లేకుంటే మానుకో అని తెగేసి చెప్పుతుండడంతో చేసేదేమీ లేక చిన్నారులకు సర్ది చెప్పలేక అదిక రేట్లు పెట్టి తినుబండారాలను కొంటున్నామని, మరలా సినిమా థియేటర్‌లపై కన్నెత్తి చూడడం లేదని సామాన్య ప్రేక్షకులు ఆవేదన చెందుతున్నారు. నూతన సినిమా వస్తే థియేటర్ల వద్దకు అభిమానుల జనసందోహ నేపథ్యంలో బందోబస్తు దృష్ట్యా అభిమానుల ఆటలను కట్టడి చేయడానికి పోలీసులు వచ్చి పర్యవేక్షిస్తుంటారు తప్ప .. కొందరు అగాంతకులు బ్లాక్‌లో సినిమా టిక్కెట్లు విక్రయిస్తుంటే మీకు ఈ టిక్కెట్లు ఎవరు ఇచ్చారు, ఎక్కడి నుండి వచ్చాయి అని బ్లాక్‌లో టిక్కెట్లు అమ్మే వారిని నిలదీయరని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు దృష్టి సారించి, సినిమా థియేటర్ల నిర్వహకులు అధిక ధనార్జన ధ్యేయంగా ప్రేక్షకులను నిలువునా దోచుకోకుండా నిబంధనలను పాటించేలా చర్యలు తీసుకోవాలని సామాన్యుడికి సినిమా వినోదం దరిచేరేలా చూడాలని కోరుతున్నారు.

ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరాలి

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

బుధవారం ఉదయం 10 గంటలకు 53వ డివిజన్ గట్టయ్య సెంటర్, ఖమ్మం కార్పొరేషన్ ఆఫీస్ దగ్గర వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం జరిగింది. ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరాలని ఉద్దేశంతో ఖమ్మం జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, పోస్టల్ డిపార్ట్మెంట్, మెప్మా పీడీ, అగ్రికల్చర్, జిల్లా వైద్యశాఖ, తదితరులు ఆఫీసర్లతో పాటు గ్రామ దీపికలు, గ్యాస్ ఏజెన్సీల సిబ్బంది, భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా నేతలు, ఆల్లిక అంజయ్య, మంద సరస్వతి, జ్వాల నరసరావు, వెంకట్ నారాయణ యాదవ్, శ్యామ్, బండారు నరేష్, చంద్రశేఖర్, పుల్లయ్య, శ్రీనివాసరెడ్డి, మధు, సతీష్, డివిజన్ ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

రోహిత్ వేముల గొప్ప విద్యార్థి నాయకుడు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పీహెచ్ స్కాలర్ రోహిత్ వేముల వర్ధంతి సందర్భంగా ఫోటోకి పిడిఎస్‌యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, వెంకటేష్‌లు పాల్గొని, మాట్లాడుతూ.. రోహిత్ వేముల జాతి వివక్ష, అవమానాలతో హత్యకు గురయ్యాడు. ఇన్నేళ్లు గడిచినా ప్రతిఘటనకు రోహిత్, నమ్మకానికి ఆయన తల్లి చిహ్నాలుగా నిలిస్తుందన్నారు. ప్రాణ పోయే వరకు పోరాడిన రోహితే మాలాంటి ఎంతోమంది యువతకి హీరోగా ఉంటారన్నారు. విశ్వ విద్యాలయాలకు ప్రపంచాన్ని కొత్త కోణంలో దర్శించేందుకు మార్గదర్శకాలుగా ఉపయోగ పడాలని 27 ఏళ్ల వయస్సులో ఎంతో అనుభవం గడించిన రోహిత్ వేముల ఆత్మహత్య ఎన్నో ప్రశ్నల్ని మిగిల్చిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, వాసు, లాల్ పాషా, చరణ్, విష్ణు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీసీతారామ ఆలయ నిర్మాణానికి తిప్పారెడ్డి సోదరులు భారీ విరాళం

అశ్వాపురం,జనవరి17,ప్రభాతవార్త.

మండలపరిధిలోని మొండికుంటలో నిర్మిస్తున్న శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయ నిర్మాణంలో భాగంగా శ్రీసీతారామలక్ష్మణులు హనుమాన్ విగ్రహాలకు గ్రామానికిచెందిన దివంగత ఉపాధ్యాయుడు తిప్పారెడ్డి నారాయణరెడ్డి జ్ఞాపకార్థం ఆయన సతీమణి సరోజిని కుమారులు ప్రవాస భారతీయుడు రాంరెడ్డి,విద్యావేత్త విజయభాస్కర్‌రెడ్డి కవిత దంపతులు బుధవారం ఆలయ నిర్మాణకమిటి సభ్యులకు 3లక్షల రూపాయల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఆలయనిర్మాణ కమిటిసభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయనిర్మాణ కమిటి చైర్మన్ మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి గ్రామపెద్దలు జాలె రామకృష్ణారెడ్డి దైద నారాయణరెడ్డి బండారు రవీందర్‌రెడ్డి వల్లభనేని వసంతరావు రణబోతుల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో ఛలో ఢిల్లీ

ఫిబ్రవరి1,2తేదీల్లో నిరసన,ధర్నా కార్యక్రమాలు

అశ్వాపురం,జనవరి17,ప్రభాతవార్త.

ఎస్సీ వర్గీకరణ మాదిగలకు 12శాతం రిజర్వేషన్ల సాధనకై మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి నాయకత్వంలో ఫిబ్రవరి1,2తేదీలలో ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్దల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ మాదిగలకు 12శాతం రిజర్వేషన్ల సాధనకు పోరాటం చేస్తున్నప్పటికీ రాజకీయపార్టీలు మాదిగలను ఓటుబ్యాంకుగా ఉపయోగించుకుంటున్నాయే తప్ప ఎలాంటి పురోగతి సాధించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీజేపీ అధికారంలోకి వచ్చిన 100రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేపడతామని నమ్మబలికి ఇప్పుడు కమిటీలు వేస్తామనడం మాదిగ ఉద్యమాన్ని నీరు గార్చడమేనన్నారు. ప్రస్తుత శీతాకాల సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు.

గ్రామఅభివృద్ధి యూత్‌కమిటి ఏర్పాటు

గార్ల, జనవరి17 ప్రభాతవార్త:

గ్రామం అన్నిరంగాల్లో అభివృద్ధియే లక్ష్యంగా మండల పరిధి మద్దివంచ గ్రామంలో పార్టిలకు అతీతంగా మద్దివంచ నూతన యూత్ కమిటిని ఎన్నుకున్నారు. మంగళవారం గ్రామంలోని యువత సమావేశమై నూతనంగా ఎన్నుకున్న యూత్ కమిటిలో అధ్యక్షులుగా తోకల వెంకటేష్, ముఖ్య సలహాదారులు చిర్ర రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా కుషిని పవన్ కుమార్, ఇరుగు వినోద్‌కుమార్, సయ్యద్ జలీల్‌పాష, లక్కం వినయ్‌కుమార్, బైరోజి భాస్కరాచారి, దూపాటి సంతోష్, చిర్ర రఘు, కార్యదర్శులుగా ఆరుద్ర రమేష్, మహ్మద్ ఆఫీజ్, ఇరుగు వెంకటేష్, గౌని ప్రసాద్, క్రమశిక్షణ కమిటి మెంబర్లు బొడ్డు రమేష్, ముంగి సాయి కుమార్, బాణోత్ వెంకటేష్, ఇరుగు నాగరాజు, సభ్యత్వ కమిటిగా ఇరుకు అనిల్, దబ్బా నాగరాజు, బైరోజ్ వీరభద్రచారి, చల్లా మనోజ్‌కుమార్, బండి సాయికుమార్, సలహాకమిటి మెంబర్లు నహీమ్, చిర్ర తిరుమల రావు, మాగం లోకేష్, మునగాల మహేష్,లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన యూత్‌అధ్యక్షులు తోకల వెంకటేష్‌మాట్లాడుతు గ్రామంలోని ప్రధాన సమస్యలు, ప్రజలు తీవ్రంగా ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం మావంతు కృషి చేసి గ్రామఅభివృద్ధికి తోడ్పడుతామన్నారు.

ఎమ్మెల్యే పాయంను కలిసిన పెరిక సంఘం నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 17 :

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం(ప్రజాభవన్) నందు మణుగూరు మండల పెరిక సంఘం అధ్యక్షులు చిట్టి మల్లేష్ ఆధ్వర్యంలో సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరిక సంఘం నాయకులు అటిక భిక్షం, బొలిశెట్టి గోపాలకృష్ణ, బండారి వెంకన్న, ఎగ్గడి నర్సింహారావు, అప్పన సురేష్, ఆకుల మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

మేముసైతం కుట్టు మిషన్లు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 17 :

మణుగూరు మండల కేంద్రంలోని 220 సబ్ స్టేషన్ ఏరియా ఎంఎస్ఆర్ నగర్ నందు మేముసైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేముసైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు పసునూరి భాస్కర్, పసునూరి ఆశారాణి, కన్వీనర్ దోసపాటి నాగేశ్వరరావులు ముఖ్యఅతిథులుగా పాల్గొని వారి చేతుల మీదుగా 16 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సెక్రటరీ మార్తి శ్రీనివాసరావు, రంగా శ్రీనివాసరావు, చిందుకూరి ఏడుకొండలు, రమ్య, మంగి మల్లిఖార్జున్, రమాదేవి, మేకల గోపి, స్రవంతి, సురేష్, వాసు, రామారావు, వాసవీ, ప్రదీప్, కళ్యాణి, రమా, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 17 :

మణుగూరు మండలం పీవీ కాలనీకి చెందిన సింగరేణి ఉద్యోగి గొల్ల రాజ్‌కుమార్ అనారోగ్యంతో మృతి చెందడంతో బుధవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, పుచ్చకాయల శంకర్, కూచిపూడి బాబు, పాతూరి వెంకన్న, నామా వెంకటేశ్వరరావు, గట్టయ్య, బూర్గుల వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా అన్నదానం

అశ్వాపురం,జనవరి17,ప్రభాతవార్త.

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి తెలుగు ప్రజలను ప్రపంచానికి పరిచయం చేసిన తెలుగుదిగ్గజం స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా గురువారం మండలకేంద్రంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు టిడిపి మండల అధ్యక్షుడు తుళ్ళూరి ప్రకాష్ తెలిపారు.అన్నదాన కార్యక్రమానికి టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికసంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఆధార్ అప్‌డేట్ సెంటర్లు పెంచాలి

అఖిల పక్ష నాయకులు డిమాండ్

పినపాక, జనవరి 17, ప్రభాతవార్త

మండలంలో ఆధార్ సెంటర్లను పెంచి ప్రజలకు వెంటనే అందుబాటులో తీసుకు రావాలని సిపిఎం మండల కన్వీనర్ నిమ్మల వెంకన్న, టిడిపి మండల అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు మడివి రమేష్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇ.బయ్యారం క్రాస్ రోడ్డులో అఖిల పక్ష నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో టిడిపి మండలాధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు మడివి రమేష్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలకు, ఇతరత్రా అవసరాల్లో భాగంగా ప్రతి సంక్షేమ పథకానికి ఆధార్ కార్డు తప్పనిసరిగా అనుసంధానం చేయడంతో ఆధార్ కార్డు అపడేట్ చేసే క్రమంలో మండల పరిధిలోని మీ ఏవా కేంద్రాల్లో రద్దీ పెరిగిందని, గడువులోగా దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేసుకునేందుకు గాను ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో ఆధార్ కేంద్రాలను తక్షణమే పెంచి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని డిమాండ్ చేశారు. ఆధార్ అప్‌డేట్ కోసం తెల్లవారు జాము నుండే వృద్ధులు, మహిళలు, వికలాంగులు వేచి చూడాల్సి వస్తోందన్నారు.ఈ సమస్య పరిష్కరించే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని అఖిల పక్షం తరుపున డిమాండ్ చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

బాధితులకు అండగా ఉంటా

ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

పినపాక, జనవరి 17, ప్రభాతవార్త

బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలో అమరారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కుర్స ం రాంమూర్తి బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. రాం మూర్తి కుటుంబ సభ్యులను కలిసి సానుభూతి తెలిపారు. కుటుంబానికి అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు రామనాధం, పేరం వెంకటేశ్వర్లు, ఉడుముల రవీందర్ రెడ్డి, తోలెం అర్జున్, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ మండల నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, క్యాకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్లు, నిత్యావసరాలు పంపిణీ

పినపాక, జనవరి 17, ప్రభాతవార్త

ఉప్పాక గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు, స్వెటర్లు, బొమ్మలు, సబ్బులు, పేస్టులు, పౌడర్లు, స్నాక్స్, గిఫ్ట్ ప్యాకెట్లను సర్పంచ్ పూనం సుజాత బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించి పాఠశాలకు , తల్లిదండ్రులకు, గ్రామానికి మంచిపేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను అభినందించారు. కార్యక్రమంలో స్థానిక చర్చ్ పాస్టర్ నూప ఇశ్రాయేల్, పాస్టర్ పండా సుందర్‌రావు, సంస్థ ప్రతినిధులు స్టీపెన్, విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

యుద్ధ సైనికుల్లా పనిచేయాలి

-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్

మరిపెడ,జనవరి17,ప్రభాతవార్త

త్వరలో జరుగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు యుద్ధ సైనికుల్లా పనిచేయాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. బుధవారం మున్సిపాలిటి కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలన్నారు. డిగ్రీ ఉత్తీర్ణులైన మూడు సంవత్సరాలు దాటిన వారందరిని ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేయించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేయించే బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందన్నారు. ప్రతి కార్యకర్తను కంటికిరెప్పలా చూసుకుంటానన్నారు. కార్యకర్తలే కాంగ్రెస్‌పార్టీకి కొండంత అండ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పంటి కొమ్ము యుగంధర్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, సీనియర్ నాయకులు కాలం రవీందర్‌రెడ్డి, కోట వెంకట్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, ఉప్పలయ్య, షేక్ అష్టల్, ఎండి ఆజీజ్‌పాషా, ఎండి అప్సర్, రవికాంత్, సత్యనారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీలతలక్ష్మినారాయణ, కృష్ణమూర్తి, వెంకన్న, శంకర్, శ్రీను, పర్శురాములు, షేక్‌షాన్వాజ్, వెంకట్‌సాయి, సురేష్, వెంకన్న పాల్గొన్నారు.

టిపిటిఎఫ్ రాష్ట్ర ద్వితీయ మహాసభలను విజయవంతం చేయాలి

మహబూబాబాద్ రూరల్,జనవరి17,ప్రభాతవార్త

టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 11,12తేదీలలో ఖమ్మంలో జరిగే టిపిటిఎఫ్ రాష్ట్ర ద్వితీయ విద్యావైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత పిలుపునిచ్చారు. బుధవారం సంబంధిత పోస్టర్‌ను జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యావిధానం 2020 ప్రైవేటీకరణను బలోపేతం చేస్తూ ప్రజాస్వామ్యం, స్వామికవాదం, లౌకికతత్వం, ఫెడరలిజం లాంటి రాజ్యాంగ లక్షణాలకు తిలోదకాలు ఇచ్చే విధంగా ఉందన్నారు. విద్యను ఉమ్మడి జాబితా నుండి తొలగిస్తూ కేంద్రం గుప్పిట్లోకి తీసుకునే కుట్ర జరుగుతుందన్నారు. సెలబస్ హేతుబద్ధీకరణ పేరుతో విద్యలో అశాస్త్రీయ అంశాలను చేర్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వాల నిర్లక్ష్య విధానాల వల్ల ఏళ్లతరబడి అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని అన్నారు. వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సమస్యలన్ని పరిష్కారం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు బలాష్టి రమేష్, బొల్లం శ్రీనివాస్, కొమిర ఉప్పలయ్య, సోమ విష్ణువర్ధన్, చీకటి ఉపేందర్, మల్లెల సాంబయ్య, వేదగిరి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు

మహబూబాబాద్‌నెట్‌వర్క్ సెంటర్,జనవరి17,ప్రభాతవార్త

మహబూబాబాద్‌జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలను కేక్ కటింగ్‌చేసి స్వీట్లు పంపిణీచేసి బుధవారం ఘనంగా నిర్వహించినట్లు క్యూన్యూస్ రిపోర్టర్ ఇసంపెల్లి సాయికుమార్ తెలిపారు. తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకల సందర్భంగా సాయికుమార్ తన స్వంత ఖర్చులతో పేద పిల్లలకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సోషల్‌మీడియాలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి సమాజంలో నిజాలను నిర్భయంగా వెలికి తీసిన తీన్మార్ మల్లన్న మీడియా సమాజానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. నీతికి, నిజాయితీకి మారుపేరు తీన్మార్ మల్లన్న అని, ఎంతోమందికి ఆదర్శమూర్తి అని అన్నారు. నిరుపేదలకు ఇల్లులేని వారికి ఇళ్లు, నిరుపేద విద్యార్థులకు కళాశాల ఫీజులు, ఆసుపత్రి ఖర్చులకు సహాయం ఇలా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడని అన్నారు. అనంతరం దళితహిందు పరిషత్ రాష్ట్ర కార్యనిర్వహక్ గొరై చిట్టిబాబు మాట్లాడుతూ సమాజం అవినీతి పరుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న మల్లన్నను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నిత్యం ప్రజల సమస్యలపై తపించే గొప్ప మానవతావది అది మల్లన్న అని, ఎవరికి ఏ ఆపద వచ్చినా అన్నా అంటే నేనున్నాను అని వారికి అండగా ఉంటూ భరోసా కల్పిస్తున్నారని అన్నారు. సమాజంలో ఇలాంటి వ్యక్తులు అరుదుగా ఉంటారని వారిలో మల్లన్న ముందువరుసలో ఉంటారని అలాంటి వారికి మనం అండగా ఉండాలన్నారు. తీన్మార్ మల్లన్న ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని భగవంతున్ని వేడుకున్నట్లు వారు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య, పెనుగొండ రామారావు, రిపోర్టర్ సతీష్, సామాజిక కార్యకర్తలు, సీనియర్ పాత్రికేయులు వేణు, రాజేష్, జనార్ధన్, గోవర్ధన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన వెన్నం శ్రీకాంత్‌రెడ్డి

మహబూబాబాద్‌రూరల్,జనవరి17,ప్రభాతవార్త

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా జర్నలిస్టులు పనిచేస్తున్న తీరును టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రెడ్యాల సర్పంచ్ వెన్నం శ్రీకాంత్‌రెడ్డి అభివర్ణించారు. బుధవారం మండలంలోని రెడ్యాల గ్రామంలో ఆయన నివాసంలో వార్త దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఆరుగ్యారెంటీల పథకాలను ప్రజలకు చేరవేయడంలో ముందుండాలని ఆయన కోరారు. రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పనితీరును ప్రజలు హర్షిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ ఆవిష్కరణలో నర్సింగ శ్రీనివాస్, చాంద్ పాషా, వార్త రూరల్ రిపోర్టర్ చక్రధర్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందు వార్త

ఉద్యోగస్తులకు క్యాటర్స్ అలాట్‌మెంట్ కౌన్సెలింగ్

ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రభాతవార్త17:

ఇల్లందు ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగలకు ఏరియా జీఎం జాన్ ఆనంద్ ఆదేశాల మేరకు ఎస్ఓటు జీఎం మల్లారపు మల్లయ్య అధ్వర్యంలోడీవైజీఎం పర్సన్ మేనజర్ జీవీ మోహన్‌రావు నేతృత్వంలో బి టైప్ క్వాటర్స్‌కు కౌన్సిలింగ్ నిర్వహించారు.వీరిలో కొందరు కొత్త క్వాటర్స్ కోసం ధరకాస్తు చేసుకోగా మరికొందరు ఛేంజ్ ఆఫ్ క్వాటర్సు కోసం ధరఖాస్తు చేసుకున్నరు.వారి అర్హతను బట్టి వారికి క్వాటర్స్‌ను కేటాయించారు.ఈ కార్యక్రమంలో అధికారులు వీరన్న ఉద్యోగులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి : జీఎం

ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రభాతవార్త17:

సింగరేణి అధ్వర్యంలో 24 ఏరియా సింగరేణి వర్క్ పీపుల్స్ అండ్ స్పోర్ట్స గ్రౌండ్ నందు 75వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించుకునేందుచేపట్టాల్సి న అంశాలపైన ఏరియా జీఎం జాన్‌ఆనంద్ ఇతర అదికారులతో చర్చించారు.ఈ సందర్భంగ అ రోజు చేపట్టే కార్యక్రమల పై చర్చించరు.జాతీయజెండా ఆవిష్కరణతో ప్రారంభమై సెక్యూరిటీ గార్డుల గౌరవ వందనం,సాంస్కృతిక కార్యక్రమాలు,ఉత్తమ ఉద్యోగుల కార్మికుల సన్మానం వంటి కార్యాక్రమాలనిర్వహించన్నుట్లు తెలిపారు.ఇందుకు తగిన ఏర్పాటు సైతం చేయాలన్నారు.ఈ సమావేశంలో అదికారులు గిరిధర్‌రావు,నరసింహ రాజు,జీవీ మోహన్‌రావు,రవికుమార్,ధనుంజయ్‌రెడ్డి,దిలీప్,పవన్‌కుమార్,అంజిరెడ్డి, మధుబాబు,నాగేశ్వరరావు,సుధాకర్ తదిరులు పాల్గొన్నారు.

బ్యాంక్‌లో రమేష్ సేవలు వెలకట్టలేనివి

ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రభాతవార్త17:

ఇల్లందు ఎస్‌బీఐలో హెడ్ క్యాషియర్‌గా విధులు నిర్వహస్తు ఆకాల మరణం పొందిన బోశాల రమేష్ ఆత్మకు శాంతి చేకురాలను అ భగవంతున్ని ప్రార్థిస్తు అయన చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు,స్థానిక వార్డు కౌన్సిలర్ కటకం పద్మావతి,బ్యాంక్ మేనేజర్,సిబ్బందిఇతర రాజకీయ,వ్యాపారంగాలకు చెందిన వారు నివాళిలర్పించారు.అయన ఖాతాదారులకు అందించిన సేవలు వెలకట్టలేనివన్నారు.అయన మరణంతీరనిలోటు అన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

దుగ్గొండి, జనవరి 17, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ పవన్‌కుమార్ అన్నారు. మండలంలోని మల్లంపల్లి, నారాయణతండా గ్రామంలో బుధవారం వికసిత్ భారత సంకల్ప యాత్రపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం జన్‌ధన్ యోజన సురక్ష బీమా జీవనజ్యోతి బీమా, అటల్‌పెన్షన్, స్వానిధి యోజన పథకాలను నిరుపేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత రైతులు ఈ పథకాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ పృథ్వీరాజ్, భరత్‌కుమార్, అంగన్వాడీ సూపర్‌వైజర్లు శ్రీదేవి, జయరాణి, ఉపసర్పంచ్ తడుక కొమురయ్య, డీపీఎం కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు రమేష్, దేవేందర్, బుచ్చిరెడ్డి, పావని, శేఖర్, రజిత, రాజు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మోపా సభ్యులు

నల్లబెల్లి, జనవరి 17, ప్రభాతవార్త

ఇటీవల మండలంలోని బోల్లోనిపల్లి గ్రామానికి చెందిన బోల్ల సారంగపాణి రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో ఆ మృతుని కుటుంబాన్ని మోపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ పరామర్శించారు. అనంతరం ఆ కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతిచెందిన మత్స్యకార కుటుంబాలను ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకోవాలని ఆయన కోరారు. వీరి వెంట మోపా హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, నియోజకవర్గ కన్వీనర్ యాదగిరి, రాజు, చిరంజీవి, చేరాలు, ప్రవీణ్, మోపా మండల అధ్యక్షుడు రావుల కోటి, కార్యదర్శి మేకల మోహన్, స్థానిక మోపా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేట వార్త

నేడు మండలంలో ఎమ్మెల్యే జారె పర్యటన

దమ్మపేట, జనవరి 17 ప్రభాతవార్త:

అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ నేడు అనగా గురువారం దమ్మపేట మండలంలో పర్యటించనున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు. దమ్మపేట మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొననున్నారని కావున కాంగ్రెస్ నాయకులు, ఎన్‌టిఆర్ అభిమానులు అధిక సంఖలో హాజరు కావాలని కోరారు.

చిలకలగండి హుండీ ఆదాయం లెక్కింపు

అశ్వారావుపేట అర్బన్, జనవరి 17 ప్రభాతవార్త:

మండల పరిధిలోని వినాయకపురం గ్రామ శివారులో వేంచేసి ఉన్న శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి ఆలయ హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. కొత్తగూడెం డివిజనల్ పరిశీలకులు బెయిల్‌సింగ్ పర్యవేక్షణలో ఆలయానికి ది.06.11.2023 నుండి నేటి వరకూ వచ్చిన ఆదాయాన్ని లెక్కించగా రూ.94,022లు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి బి సూర్య ప్రకాషరావు, చైర్మన్ బి రమాదేవి, సభ్యులు నాగమహేశ్వరరావు, అశ్వినికుమార్, గ్రామపెద్దలు, ఆలయ సిబ్బంది, పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

నడికూడ, జనవరి 17, ప్రభాతవార్త

నడికూడ మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి బుధవారం పర్యటించారు. ఇటీవల మృతిచెందిన కార్యకర్తల కుటుంబాలను, అనారోగ్యంతో బాదపడుతున్న వారిని పరామర్శించారు. మండలంలోని ధర్మారం గ్రామంలో నక్కలక్ష్మి నడికూడ గ్రామంలో గోళ్లపల్లి

రాజమ్మ, రాయపర్తి మండలంలోని నారగాని శంకరయ్య, నార్లాపూర్ గ్రామంలో బోగి రాజమ్మ, ఓరుగంటి భాగ్యలక్ష్మి కుటుంబాలను పరామర్శించారు. కాగా రాయపర్తి గ్రామంలో గుండె సంబంధిత వ్యాధితో తీవ్రంగా బాదపడుతున్న బండి శంకరయ్యను పరామర్శించి మెరుగైన వైద్యం అందేలా తాను సహకరిస్తానని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ మలహాల్‌రావు, పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కటుకూరి దేవేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు బొమ్మ చంద్రమౌళి, మాజీ జడ్పిటిసి పాడి కల్పనదేవి, ప్రతాప్‌రెడ్డి, రాయపర్తి ఎంపిటిసి పర్నెం శ్రీలత మల్లారెడ్డి, చర్లపల్లి గ్రామ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రొఫేసర్ జయశంకర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్య

-యావత్ తెలంగాణ ప్రజల మీద దాడిగా పరిగణించిన మాజీ ప్రభుత్వ చీఫ్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

ప్రొఫేసర్ జయశంకర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్ హనుమకొండ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయం నుండి ఏకశీల పార్కులోని ప్రొఫేసర్ జయశంకర్ విగ్రహం వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి, నల్ల జెండాలతో నిరసన తెలుపుతూ ర్యాలీగా వెళ్లి, ఏకశీల పార్కులో గల జయశంకర్ విగ్రహం వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి, నల్ల జెండాలతో నిరసన తెలుపుతూ ర్యాలీగా వెళ్లి, ఏకశీల పార్కులో గల జయశంకర్ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ ప్రొఫేసర్ జయశంకర్ తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమకారులను ఏకం చేసి తెలంగాణ సాధనలో స్వరాష్ట్ర సాధనే ధ్యేయంగా మేధావులను, విద్యార్థులను, విద్యావంతులను, అందర్నీ కూడా ఏకతాటిపైకి తీసుకువచ్చి తెలంగాణ ప్రజలకు జరుగుతున్నటువంటి అన్యాయాన్ని పదుల

నుంచి పది లక్షల మంది వరకు గల సభలను సమావేశాలను, నిర్వహించి అందర్నీ చైతన్యపరిచి, తెలంగాణ జాతిపితగా ఉన్నటువంటి ప్రొఫేసర్ జయశంకర్ విగ్రహాన్ని కొంత మంది దుండగులు హైదరాబాద్‌లోని ఆల్విన్ కాలనీలో ధ్వంసం చేయడం హేయమైన చర్య అన్నారు. తెలంగాణ వ్యతిరేకులు ధ్వంసం చేస్తుంటే ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. స్వయంగా పోలీస్ అధికారులు అక్కడ ఉన్నా కూడా ఎటువంటి చర్యలు తీసుకోలేదని, విగ్రహం ధ్వంసం చేస్తుంటే కనీసం వారిని ఆపలేకపోయారన్నారు. ఈ విధంగా చేసినటువంటి దుశ్చర్యను పరిగణలోకి తీసుకొని పెద్ద ఎత్తున తెలంగాణ వాధులు, ఉద్యమకారులు, బిఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలుపుతున్నామన్నారు. హనుమకొండ ఏకశీల పార్కులోని ప్రొఫేసర్ జయశంకర్ విగ్రహం దగ్గర జేబులకు నల్ల బ్యాడ్జీలు ధరించి నల్ల జెండాలతో నిరసన చేపట్టారు. వెంటనే దోషులను శిక్షించి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్లు సుందర్‌రాజ్‌యాదవ్, మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్లు ఉద్యమకారులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సందేశాత్మక చిత్రాలు సమాజానికి దోహదం చేస్తాయి

ప్రభాతవార్త- సుబేదారి:

అమ్మ ఆక్రోశం షార్ట్ ఫిలింను ప్రారంభించిన శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ పెడదారి పడుతున్న యువతకు కనువిప్పు కల్గించే విధంగా రూపొందించిన అమ్మ ఆక్రోశం షార్ట్ ఫిలిం షూటింగ్ మొదటి బుదవారం హన్మకొండ నగరంలో ప్రారంభమైంది. హన్మకొండలోని ఆదర్శలా కాలేజ్ కోర్టు సీన్ చిత్రీకరించారు. అంతకు ముందు తెలంగాణ శాసన మండలి డిప్యూటి చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ కెమెరా స్విచ్ ఆన్ చేసి లాంఛనగా ప్రారంభించారు. అనంతరం అయానిట్ కళాకారులు ఆయా పాత్రలలో లీనమై నటించారు. ఈ ఫార్ట్ ఫిలింనకు తెలంగాణ ఆన్‌లైన్ మీడియా జర్నలిస్టుల అసోసియేషన్ (తొమ్మాజా) రాష్ట్ర అధ్యక్షులు అయిలు రమేష్, డైరెక్షన్ చేయగా జడ్జి పాత్రలో ఐజేయూ

కార్యవర్గ సభ్యులు దాసరి కృష్ణారెడ్డి, ట్రైపిస్టు పాత్రలో ఐజేయూ జాతీయ కౌన్సిల్ ఫార్మర్ మెంబర్, డీంబాయ్ టీవీ న్యూస్ ఛానల్ సీఈవో వేముల సదానందం నేత నటించారు. కెమెరా మెన్‌గా కిషోర్ వ్యవహరించారు. పాత్రలు పాత్రదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆధ్యాతంతం సాగిన షూటింగ్‌లో ఆసక్తికర సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ సందర్భంగా శాసన మండలి డిప్యూటి చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్‌ముదిరాజ్ మాట్లాడుతూ సందేశాత్మక చిత్రాలు సమాజానికి దోహదపడతాయని అన్నారు. ఎదిగిన కొడుకులు, కూతుర్లు ప్రేమ పేరుతో వంచనకు గురై వివాహాలు చేసుకొని తల్లిదండ్రులకు కడుపుకోత విధిస్తూన్న తరుణంలో ఒక మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఒక తల్లి కోర్టు మెట్లు ఎక్కడంతో ఈ అంశంలో కోర్టు ఇచ్చిన తీర్పు సభ్యసమాజానికి కనువిప్పు కలిగించే విధంగా ఉందని బండా ప్రకాష్ ముదిరాజ్ అభిప్రాయపడ్డారు. పిల్లలు తల్లితండ్రుల ఆశలను ఆడియాశలు చేయకుండా చక్కగా ఉన్నత చదువులను అభ్యశించి ప్రయోజకులగా ఎదిన తర్వాత వివాహాల వైపు ఆలోచించాలని బండా ప్రకాష్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. చట్టాలను ఆసరా చేసుకొని మేజర్లమైనయని యువత తప్పుడు నిర్ణయాలు తీసుకోరాదని, భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని యువత ముందుకు సాగాలని బండా ప్రకాష్ ముదిరాజ్ సూచించారు.

సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

ఎమ్మెల్యే రాందాస్ నాయక్

కారేపల్లి, జనవరి 17, ప్రభాతవార్త :

సంస్కృతి, సాంప్రదాయాలకు సంక్రాంతి పండుగ ప్రతీక అని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ బుధవారం పేర్కొన్నారు. మండల పరిధిలోని గాదెపాడులో సంక్రాంతి పర్వదిన సందర్భంగా రేవంత్‌రెడ్డి యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్, ముగ్గులు, తాడులాగుడు, కబడ్డీ క్రీడలలో విజేతలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... గ్రామాలలో క్రీడా పోటీలు నిర్వహించడం వల్ల గ్రామీణ క్రీడా కారులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడం జరుగుతుందన్నారు. అనంతరం పలువురు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్ష/రాలు పగడాల మంజుల, నాయకులు సురేందర్, మనీయార్, ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, గుగులోత్ శ్రీను, హీరాలాల్, దేవులా నాయక్, మండల మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, నాగండ్ల జగన్, జంపాల వెంకటేశ్వర్లు, విష్ణు, కడియాల సుధాకర్, కాపు సుధాకర్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రహదారి మధ్యలో విద్యుత్ స్తంభం

వాహనదారులకు అడ్డంకిగా మారిన వైనం -పట్టించుకోని విద్యుత్ శాఖ సమస్య పరిష్కారం ఎవ్వరు చేయాలి...

కారేపల్లి,జనవరి 17, ప్రభాతవార్త :

రహదారి మార్గం నిర్మాణంలో ఉన్న క్రమంలో రహదారికి విద్యుత్ స్తంభం అడ్డుగా ఉంటుందని, తొలగించాలని స్థానిక కుటుంబాలు విద్యుత్ శాఖ పంచాయితీకి మొరపెట్టుకున్న ఎవ్వరూ పట్టించుకోకపోవడంతో నేడు సీసీ నిర్మాణం పూర్తి అయ్యి రహదారి మధ్యలోనే విద్యుత్ స్తంబాలు ఉండడంతో వాహనదారులకు, పాదచారులకు ఇబ్బందిగా మారిన వైనం ఇది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.... సింగరేణి మండలం మాదారం గ్రామంలో 3వ వార్డు యందు మైనింగ్‌కి వెళ్ళి ప్రధాన రహదారి మార్గం ప్రక్కన రహదారి గలదు. రహదారి మార్గం ఇరుకుగా ఉండడంతో గతంలో విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయవద్దని స్థానిక కుటుంబాలు నిరాకరించాయి. ఎవ్వరు విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయాలని కోరకపోయినా ఇటీవల విద్యుత్ శాఖ సిబ్బంది విద్యుత్ స్తంభం ఏర్పాటు చేసి వెళ్ళిపోయారు. కాగా డీఎం ఎఫ్‌టీ నిధుల కింద సీసీ రహదారి మార్గం రూ. 5లక్షల వ్యయంతో మంజూరు కావడంతో సంబంధిత కాంట్రాక్టర్ రహదారికి సంబంధించి రోడ్డు వేశారు. రోడ్డు వెడల్పు తక్కువగా ఉండటంతో ప్రస్తుతం రహదారి మార్గం మధ్యలో విద్యుత్ స్తంభం ఉండిపోయింది. ఈ స్తంభాన్ని ప్రక్కకు మార్చాలని విద్యుత్ శాఖ ఏఈ విజయ్‌ను సంప్రదించగా స్తంభం మార్చడానికి డిడిచెల్లించాలని తెలపడం విశ్వయం కలిగిస్తుంది. ఈ విషయంలో గ్రామ పంచాయితీ కూడా పట్టించుకోకపోవడంతో ఈ మార్గంలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. గ్రామ పంచాయితీకి వచ్చే ఆదాయమే అంతంత మాత్రం కావడంతో డీడీ చెల్లించే పరిస్థితిలో గ్రామ పంచాయితీ లేదు. వాస్తవానికి విద్యుత్ శాఖ సీసీ ఏర్పాటు చేయకముందే విద్యుత్ స్తంభాన్ని తొలగిస్తే ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుంది. ఈ విషయమై విద్యుత్ అధికారులు జోక్యం చేసుకొని సీసీ రహదారి వెయ్యకముందే స్తంభాన్ని పక్కఉ మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అయోధ్య శ్రీరాముని అక్షింతలు పంపిణీ

కారేపల్లి, జనవరి 17, ప్రభాతవార్త :

శ్రీరామ జన్మభూమి అయోధ్యలోని శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకొని బుధవారం గేట్ కారేపల్లిలో గడప గడపకు తిరుగుతూ అక్షింతలు పంపిణీ నిర్వహించారు, ఈ సందర్భంగా శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అయోధ్య వాల్ పోస్టర్‌ను విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు జంగ వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ భూక్యా కల్పనలు ఆవిష్కరించారు. అనంతరం ఈ అక్షింతలు పంపిణీ చేపట్టారు. కాషాయపు జెండాలు చేత పట్టి మహిళలు సాంప్రదాయక దుస్తులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. డీజే డప్పులతో భాజా భజంత్రీల నడుమ అక్షింతల విశిష్టతను వివరిస్తూ గ్రామాల్లోని పురవీధుల్లో తిరుగుతూ ఇంటింటికి పంపిణీ చేశారు. . అయోధ్యలో ఈ నెల 22వ తేదీన బాల శ్రీరాముని విగ్రహాన్ని ప్రతిష్టించనున్నారని ఆ రోజున ప్రతి ఒక్కరూ ఇంటి ముందర దీపాలు వెలిగించి అక్షింతలను శిరస్సుపై జల్లుకొని పెద్దవారి ఆశీస్సులను పొందాలని తెలిపారు. ఇలా చేయడంతో అయోధ్యలోని శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట లో స్వయంగా భాగస్వాములవుతామని తెలిపారు. ఈ అక్షింతలు పంపిణీలో వీహెచ్పీ కార్యకర్తలు, గ్రామస్తులు, పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీ పాఠశాలలో దరఖాస్తులకు ఆహ్వానం

దరఖాస్తులు చేసుకునేందుకు చివరి తేదీ ఫిబ్రవరి 6

కారేపల్లి, జనవరి 17, ప్రభాతవార్త :

వచ్చే విద్యా సంవత్సరానికి గాను ఈ నెల 18వ తేదీ నుంచి ఫిబ్రవరి 6వ తేదీ వరకు కారేపల్లిలో గల వైరా గర్ల్స్ 1 ముస్లిం మైనార్టీ పాఠశాలలో 6వతరగతి నుండి 10వ తరగతి, ఇంటర్మీడియట్ వరకు ఏర్పడే ఖాళీలను బట్టి ఆ ఖాళీలు భర్తీ చేసేందుకు విద్యార్థులు ధరఖాస్తులు చేసుకోవాలని ముస్లిం మైనార్టీ పాఠశాల ప్రిన్సిపాల్ శైలజ బుధవారం పేర్కొన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిలోని ముస్లిం మైనార్టీ పాఠశాలలో విలేకరులతో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.... 6వ తరగతిలో ప్రవేశానికి 60సీట్లు, 7వ తరగతి నుండి 10వ తరగతిలో ప్రవేశానికి 60సీట్లు, 7వ తరగతి నుండి 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో ఏర్పాటే ఖాళీలను బట్టి ప్రవేశాలకు ధరఖాస్తు ఆన్‌లైన్‌లో చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.టీఎంఆర్ఇఐఎస్‌టీఇతెలంగాణ.సిజిజి.జీవోవి.ఇన్ లేదా టీఎమ్ఆర్ఈఐఎస్ మొబైల్ యాప్ ద్వారా ధరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. 5వ తరగతిలో 60సీట్లకు గాను ముందు వచ్చిన ముస్లిం విద్యార్థులకు 20సీట్లు కేటాయిస్తామన్నారు. మిగతా సామాజిక వర్గాల వారికి మెరిట్ ప్రాతి పధికన సీట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపీసీలో 40సీట్లకు 30సీట్లు ముస్లింలకు, 10మిగతా సామాజిక వర్గాల వారికి ఎంపీసీలో 40సీట్లకు గాను 30సీట్లు ముస్లింలకు, మిగతా వారికి 10సీట్లు 10వ తరగతిలో వచ్చిన మార్కుల మెరిట్ ఆధారంగా కేటాయించనున్నామన్నారు. ఈ సదవకాశాన్ని విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

ఎమ్మెల్యేను సన్మానించిన మైనార్టీ సంఘం నాయకులు

కారేపల్లి,జనవరి 17, ప్రభాతవార్త :

వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్‌ను మండల కాంగ్రెస్ మైనార్టీ సంఘం అధ్యక్షులు ఎండి తాజుద్దీన్ ఆధ్వర్యంలో బుధవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మైనార్టీ కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే క్రమంలో ఎమ్మెల్యే సహకరించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరుపేద ముస్లిం కుటుంబాలకు అందేలా చూడాలని ఎమ్మెల్యేని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాస్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, సీనియర్ నాయకులు సురేంద్రమనియార్,మైనార్టీ నాయకులు ఎస్‌కె మహబూబ్ శరీఫన, ఎస్‌కె రహీమ్ పాషా, ఎస్‌కె అనర్వర్‌పాషా, ఎస్‌కె జాని, ఎస్‌కె అహమ్మద్ పాషా, ఎస్‌కె అలీమ్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నేతలు

కారేపల్లి, జనవరి 17, ప్రభాతవార్త :

కారేపల్లి మండల పరిధిలోని వెంకట్యాతండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు డా॥ శివలాల్ మాతృమూర్తి భూక్యా లాలి దశదినకర్మలకు వివిధ పార్టీల నాయకులు హాజరై మృతురాలి చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం మృతురాలి కుమారులైన ఫీల్డ్ అసిస్టెంట్ వెంకోజీ, బీకోజి, డా॥ శివలాల్‌లను ఓదార్చి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో లంబాడీల ఐక్యవేదిక లైవ్ జిల్లా ఇన్‌చార్జీ బాలునాయక్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బానోత్ భాస్కర్‌నాయక్, గ్రామ శాఖ కార్యదర్శి జర్పుల జగన్‌నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వాంకుడోత్ గోపాల్‌నాయక్, జర్పుల లాలునాయక్, గుగులోతు భగవాన్‌లాల్, బానోత్ వెంకట్రాం, బానోత్ రమేష్, ఆంగోత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హన్విక జన్మదిన వేడుకలు

వైరా,జనవరి17,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో ఉంటున్న సాదం సాయిశైలజ దంపతుల కూతురు సాదం హన్విక నాయుడు జన్మదిన వేడుకలు సందర్భంగా బుధవారం సాయిబాబా మందిరంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారి గోత్రనామాలతో దంపతులను చిన్నారికి ఆశీర్వచనములు అందించిన అనంతరం 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ఆధ్వర్యంలో వైరాలో సాయిబాబా మందిరం నందు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలానగన్న పలువురు సాదం హన్విక నాయుడిని ఆశీర్వదించి చిన్నారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేకట్ కటింగ్ చేశారు. చిన్నారి హన్వికకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాదినేని దుర్గాప్రసాద్, రంగా సత్యనారాయణ, రంగా వాసవి దంపతులు సాదం రాములమ్మ, పుప్పాల అనంతరామయ్య, నల్లమోతు లక్ష్మీనారాయణ, మాదినేని లక్ష్మణరావు, నవీన్ ఉన్నారు.

ప్రజలు మెచ్చేలా కాంగ్రెస్ ప్రజాపాలన ఉంటుంది

- తెలంగాణ సాధనలో ప్రధాన భూమిక మీడియాదే..- విలేకర్ల సమావేశంలో టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి లోకేష్ యాదవ్...

తల్లాడ, జనవరి 17, ప్రభాతవార్త

ప్రజల ఆలోచనలకనుగుణంగా, ప్రజలు మెచ్చేలా కాంగ్రెస్ ప్రజాపాలన ఉంటుదని టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, ప్రచార కిటి స్ట్రాటజీ కమిటీ మెంబర్ డాక్టర్ గంగదేవుల లోకేష్ యాదవ్ అన్నారు. బుధవారం తల్లాడలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అర్హులందరికీ మేలు జరుగుతుందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో భారత రాజ్యాంగం ప్రకారం ప్రాథమిక హక్కులు, విదులు ఏదైనా సక్రమంగా జరగాలన్నా, ప్రభుత్వాలు క్రమ పద్ధతిలో పనిచేయాలన్నా మీడియా రంగం ఎనలేనిదన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులు కుప్పలుగా మార్చారన్నారు. రాష్ట్రంలో సుమారు 7 లక్షల కోట్లు అప్పులు చేసి, ఒక్కొక్క మనిషిపై రూ.2 లక్షల భారం మోపారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ఆరు గ్యారంటీలు తప్పకుండా అమలుచేస్తారని తెలిపారు. ప్రజాపాలనలో భాగంగా ప్రతి ఒక్క అధికారి ఇంటికి వచ్చి దరఖాస్తులు ఇచ్చి మొత్తం వారే లిఖిత పూర్వకంగా రాసే అవకాశాలు కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందన్నారు. రాష్ట్రంలో ఎవరూ అధైర్యపడొద్దని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, నాయకులు పొన్నం కృష్ణయ్య, వాకదాని రామకృష్ణ, గొడుగునూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో లోకేష్‌కు సన్మానం

తల్లాడ, జనవరి 17, ప్రభాతవార్త

తల్లాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పిసిసి అధికార ప్రతినిధి, స్ట్రాటజీ కమిటీ మెంబర్ డాక్టర్ జి. లోకేష్ యాదవ్‌ను తల్లాడ జర్నలీస్టులు సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. ఓ కార్యక్రమంలో పాల్గొనటం కోసం వచ్చిన లోకేష్‌ను జర్నలీస్టులు ఎండి. బహ్‌దూర్, జి. నారాయణ ఆధ్వర్యంలో జర్నలీస్టులు సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో జర్నలీస్టులకు ఇచ్చిన హామీలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలుచేయడం ఖాయం అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జర్నలీస్టుల సమస్యల పరిష్కారానికి మంత్రి వర్గం కూడా చిత్తశుద్ధితో కృషిచేస్తుందని జర్నలీస్టులు కూడా ప్రభుత్వం సంక్షేమ విషయంలో మంచిగా పనులు చేస్తే అభినందించాలని, సమస్యలు పరిష్కరించకపోతే ఎత్తి చూపాల్సిన బాధ్యత కూడా జర్నలీస్టులపై ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కాసర్ల సురేందర్‌రెడ్డి, దేవబత్తిని సీతారాములు, గొడ్ల బాబూరావు, మునుకూరి అప్పిరెడ్డి, దాసరి శ్రీనివాస్, జి. నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

రెండు పంటలకు సమృద్ధిగా నీరందించాలి

- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, జనవరి 17, ప్రభాతవార్త

గత ప్రభుత్వం నియోజకవర్గంలో మూడు నాలుగు సంవత్సరాలు ఇరిగేషన్ సర్క్యూట్ ప్లాన్ ప్రకారం గోదావరి జలాలను తీసుకొచ్చి రెండు పంటలకు నీరందించామని అదేవిధంగా ప్రస్తుతం కూడా రైతులను ఇబ్బందులను పెట్టకుండా నీరందించాల్సిన బాధ్యత పాలకులపై ఉందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం నర్సంపేట బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేమైన ఏజెన్సీని పెట్టుకొని సమగ్రమైన ప్రణాళిక ద్వారా సాగుకు గోదావరి నీళ్లను తీసుకొచ్చామని, కాంగ్రెస్ ప్రభుత్వంలో గతంలో లాగా రైతులకు సాగు నీళ్లు వస్తాయా? రావా? అని రైతులు ఆందోళన చెందుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఒక్కసారైనా అధికారులతో సమీక్షించారా? గతంలో పూడుకుపోయిన కాలువలకు పూడిక తీసి సమృద్ధిగా నీళ్లు, కాలవల ద్వారా పారించాం. నియోజకవర్గంలో ప్రతి ఎకరాలకు సరిపోను నీళ్లు అందించింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు ఏనాడు నీళ్ల రావటం లేదని అడిగిన దాఖలాలు లేవు. పాఖాల గోదావరి జలాల ప్రాజెక్టు బూటకమన్నా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ రోజు దేనిని బేస్ చేసుకొని తైబంది ఇస్తామని అంటున్నారో స్థానిక ఎమ్మెల్యే చెప్పాలన్నారు. ప్రాజెక్టుల్లో నీటి నిలువలు ఉన్నప్పటికి, ఇప్పుడు ఎస్సీ రెస్సీ కాలువల ద్వారా నీల్లు ఎందుకు రావటంలేదో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పాలన్నారు. ఎమ్మెల్యే సమీక్షించి 100 శాతం తైబంది కారు చేసి నార్లు పోసిన తర్వాత విష ప్రచారం చేస్తున్నారన్నారు. అసలు ఎన్ని ప్రాజెక్టులు ఉన్నాయో కూడా ఈ కాంగ్రెస్ నాయకులకు తెలియదన్నారు. నియోజకవర్గంలో డీబీఎం 38, 40, 48 ద్వారా 50 వేల ఎకరాల పై చిలుకు పంటలు సాగులో ఉండేవన్నారు. ఈ రోజు ఆ కాలువల ద్వారా నీరు ఎందుకు రావటం లేదు బోర్లు, బావులు, ఉన్న రైతులు కాలువ ద్వారా వచ్చే నీళ్ల వాడోద్దని అంటున్నారు. ఎందుకు?

పాఖాలకు నీల్లు తీసుకువస్తే కాళ్ల కడిగి నెత్తిన చల్లుకుంటామన్న నాయకులు ఈరోజు ఎక్కడికి పోయారన్నారు. నర్సంపేట నియోజకవర్గ ఇరిగేషన్ అధికారే నీల్లు రావని, పంటలు వేసుకోవద్దనీ ప్రకటన ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే తక్షణమే నియోజకవర్గ సాగునీటిపై ఇరిగేషన్, రెవిన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ నాయకులు విడుదల చేసి ప్రకటనలు, అధికారులు చెప్పే మాటలతో రైతులు అయోమయంలో ఉన్నారన్నారు.

సత్తుపల్లి వార్త

ఎండిపోయిన చెట్టుతో పొంచి ఉన్న ప్రమాదం

కల్లూరు, జనవరి 17, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని పేరువంచ వద్ద ఖమ్మం నుంచి మచిలీ పట్టణం వెళ్ళే రహదారిలో గత కొన్ని రోజులుగా ఒక ఎండిపోయిన చెట్టు కూలే దశలో దర్శనిమస్తుంది. ఈ రహదారి గుండా ప్రతి రోజులు ఖమ్మం నుంచి కల్లూరు మీదుగా తిరువూరు, విజయవాడ తదితర ప్రాంతాలకు ప్రతి రోజు వందలాది బస్సులు, లారీలు, ద్విచక్ర వాహనాలతో పాటు బాటసారులు ప్రయాణం చేస్తుంటారు. ఆ సమయంలో ఎండిపోయిన ఆ చెట్టు ఎవరి మీద ఏ సమయంలో కూలిపోతుందని ప్రయాణీకులు భయభ్రాంతులకు గురవుతున్నారు. రోడ్లు, భవనాల శాఖ అధికారులు పరిశీలించి ప్రాణ నష్టం జరగకముందే తక్షణమే ఆ ఎండిపోయిన చెట్టును కూల్చాలని వాహనదారులు, కల్లూరు మండల ప్రజలు, ప్రయాణీకులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన

కల్లూరు, జనవరి 17, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలపై కల్లూరు మండల పరిధిలోని లింగాల గ్రామంలో బుధవారం పలు శాఖల ఆధ్వర్యంలో గ్రామస్థులకు అవగాహన కల్పించారు. స్వదేశీ దర్శన్ పథకం, తెలంగాణ గిరిజన సర్క్యూట్, అంకుర భారతం, శోధక శక్తిగా ఆత్మ నిర్భర్, బార్ ప్రగతి ప్రధాన తెలంగాణ అణగారిన వర్గాలకు సామాజిక భద్రత, పీఎం, జీవిత బీమా యోజన, పీఎం సురక్ష యోజన పథకం, పీఎం జ్యోతి యోజన, అటల్ పెన్షన్, పీఎం వానిధి యోజన, ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి ఉజ్వల యోజన, పిఎం ముద్ర యోజన, సుకన్య సమృద్ధి యోజన తదితర సంక్షేమ పథకాలపై సర్పంచ్ దేవరపల్లి అరుణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు తబస్సుం, నవ్యకాంత్, శ్రీకర్, బ్యాంక్, వ్యవసాయ అధికారులు, పంచాయితీ రాజ్ అధికారులు, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండలంలో మట్టా దయానంద్ పర్యటన

కల్లూరు, జనవరి 17, ప్రభాతవార్త

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ బుధవారం కల్లూరు మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా కల్లూరు మేజర్ పంచాయితీకి చెందిన దామాల పెద్ద ముసలయ్య, గోపమ్మల కుమార్తె చి. శశిరేఖ ఒణీల అలంకరణ వేడుకలో, కుమారుడు చి. శశికుమార్ పంచెల వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. అలాగే మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో పెద్దలు కంచిపోగు కృష్ణయ్య, కంచిపోగు శ్రీనివాసరావు, కంచిపోగు పిచ్చయ్య, పెనుగొండ గురవయ్యలను పరామర్శించి, వారి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కి.శే. జక్కుల జమలయ్య దశ దిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల, చెన్నూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో నేలకొండపల్లి ప్రిన్సిపాల్‌కు తీవ్ర గాయాలు

కామేపల్లి, జనవరి 17 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చర్ల క్రాస్ రోడ్డు వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నేలకొండపల్లి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ తీవ్రంగా గాయపడ్డారు.అందుకు సంబంధించిన వివరాలు స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.నేలకొండపల్లి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణశాస్త్రీ తన భార్య పద్మతో కలిసి కారులో ఏన్కూర్ మండలం తిమ్మారావుపేట నుంచి ఖమ్మం వెలుతున్నారు.ముచ్చర్ల క్రాస్ రోడ్డు వద్ద సత్యనారాయణశాస్త్రీ ప్రయాణిస్తున్న కారును ఎదురుగా వస్తున్న వాహనం అదుపుతప్పి ఢీకొంది.దీంతో ప్రిన్సిపాల్ దంపతులు తీవ్రంగా గాయపడ్డారు.గాయపడిన వారిని చికిత్స నిమిత్తం స్థానికులు ఖమ్మం వైద్యశాలకు తరలించారు.

ఎన్ఎఫ్‌హెచ్ఎస్ సర్వే ప్రారంభం

22 వరకు కొనసాగనున్న కుటుంబ ఆరోగ్య సర్వే

కామేపల్లి, జనవరి 17 ప్రభాతవార్త:

కామేపల్లి మండలంలో 6రోజుల పాటు నిర్వహించనున్న ఎన్ఎఫ్‌హెచ్ఎస్ సర్వే బుధవారం ఆరంభమైంది.సెంట్రల్ నుండి విచ్చేసిన జాతీయ కుటుంబ ఆరోగ్య బృందం ఈ సర్వే నిర్వహిస్తుంది.తొలిరోజు నెమలిపురిలో సర్వే ప్రారంభమైంది.గురువారం కూడా ఆ గ్రామంలోనే ఈ సర్వే కొనసాగుతుంది.కె.లక్ష్మణ్. జి.గణేష్,.డి.శ్రీనివాస్‌లు సర్వే నిర్వహిస్తున్నారు.అదే విధంగా 19,20న మద్దులపల్లి, 21,22వ తేదీల్లో పొన్నెకల్లు గ్రామంలో బృందం ప్రజారోగ్య సర్వే నిర్వహించనుందని డాక్టర్ నెల్లూరి చందన తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు:పొంగులేటి

ఖమ్మం రూరల్/ కూసుమంచి, జనవరి 17, ప్రభాతవార్త

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి పథక లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పథకం కింద 12 మంది లబ్ధిదారులకు రూ.1,00,116 చొప్పున 12,01.392 అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ జి.గణేష్, జిల్లా ఉపాధి కల్పనాధికారి కె.శ్రీరామ్, కూసుమంచి ఎంపిడిఓ ఆర్.రమాదేవి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రామయ్య కుటుంబానికి మంత్రి పొంగులేటి పరామర్శ

ఖమ్మం రూరల్, జనవరి 17, ప్రభాతవార్త

మండలంలోని చింతపల్లి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు రామయ్య ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా బుధవారం జరిగిన దశదిన కర్మకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం రామయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

ముచ్చర్లలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

కామేపల్లి, జనవరి 17 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీలో వికసిత్ భారత్ సంకల్పయాత్రను సర్పంచ్ జాటోత్ జాయి లూసీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏపిజివిబి మేనేజర్ కుమార్ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు.ప్రధాని మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై సర్పంచ్ లూసీ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్, డాక్టర్, వైద్య సిబ్బంది, అంగన్వాడీ ,ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బిఎస్ఎం ర్రాష యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా బోడ రాజేష్ నాయక్

కామేపల్లి, జనవరి 17 ప్రభాతవార్త:

బంజారా శక్తి మూవ్మెంట్ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామానికి చెందిన బోడ రాజేష్ నాయక్ బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు .సంఘం సర్వసభ్య సమావేశంలో రాజేష్ నాయక్‌ను ఎన్నుకోవడం జరిగింది.అదే విధంగా జిల్లా అధ్యక్షులుగా బానోత్ మహేష్ నాయక్, జిల్లా చీప్ కో ఆర్డినేటర్‌గా గుగులోత్ గోపినాయక్‌లను ఎన్నుకున్నామని బంజార శక్తి మూవ్మెంట్ రాష్ట్ర ఫౌండర్, ప్రెసిడెంట్ మెగావత్ సంతోష్‌నాయక్ తెలిపారు.వారితో పాటు కో ఫౌండర్ స్టేట్ సెక్రటరీ జనరల్ స్వామినాయక్, బంజార శక్తి మూమెంట్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు రవినాయక్, ప్రవీణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కామేపల్లి 108లో సాధారణ ప్రసవం

కామేపల్లి, జనవరి 17 ప్రభాతవార్త:

కామేపల్లి 108 వాహనంలో బుధవారం సాధారణ ప్రసవం చేశారు.అందుకు సంబంధించి 108సిబ్బంది తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామానికి చెందిన దమ్మాలపాటి కవితకు 14సంవత్సరాల తర్వాత కాన్పు అందింది.అర్ధరాత్రి పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో కామేపల్లి 108కి సమాచారం కుటుంబీకులు తెలియజేయడంతో కామేపల్లి 108 సిబ్బంది ఈఎంటీ బొల్లు లింగమూర్తి, పైలట్ రాయల రామారావు నార్మల్ డెలివరీ చేశారు.కవిత పండంటి ఆడపిల్లకి జన్మనిచ్చింది.తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారు.మెరుగైన వైద్యం కొరకు ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.కాగా కామేపల్లి 108 సిబ్బంది కృషిని మండల ప్రజలు ప్రశం సించారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి పొంగులేటి

నేలకొండపల్లి, జనవరి 17 ప్రభాతవార్త:

ఇటీవల నేలకొండపల్లి గ్రామంకు చెందిన రాజపుత్ర దశరథరామ్‌సింగ్, నిమ్మగడ్డ నగేష్, ఏటుకూరి ముత్యాలరావులు మృతి చెందారు. ఆయా మృతులను పురస్కరించుకుని బుధవారం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మృతుల ఇళ్ళకు వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుల చిత్రపటంల వద్ద ఆయన

పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. అంతకు ముందు బోదులబండ గ్రామంలో నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, జిల్లా, మండల కాంగ్రేస్ నాయకులు మద్దినేని బేబి స్వర్ణకుమారి, నెల్లూరి భద్రయ్య, బొడ్డు బొందయ్య, కొడాలి గోవిందరావు, శాఖమూరి రమేష్, మైసా శంకర్, వజ్జ శ్రీనివాసరావు, వెన్నపూసల సీతారాములు, ముత్తినేని వీరయ్య, కడియాల శ్రీనివాసరావు, మీసా ముత్తయ్య, ఏటుకూరి ప్రకాశరావు, లక్కం ఏడుకొండలు, వంగవీటి నాగేశ్వరరావు, రాజపుత్ర శ్రీనివాససింగ్, జివి కృష్ణప్రసాదు, గూడవల్లి రామబ్రహ్మం, దగ్గుల అంజిరెడ్డి, జానరెడ్డి, గుండా బ్రహ్మం, కొండబాల రాంబాబు, మామిడి వెంకన్న, మీసా నాగేశ్వరరావు, గెల్లా జగన్‌మోహన్‌రావు, జెర్రిపోతుల అంజనీ, రాయపూడి నారాయణరావు, కందిమళ్ళ హరిబాబు, రాయపూడి శ్రీనివాసరావు, మోరం మల్లయ్య, కైలాసపు వెంకటేశ్వర్లు, కడియాల నరేష్, షేక్.సుబాన్‌మియా, షేక్.ఖాజామియా తదితరులు పాల్గొన్నారు.

త్వరలో ప్రభుత్వ హస్పిటల్‌లో శవపరీక్షలకు సిద్ధం

నేలకొండపల్లి, జనవరి 17 ప్రభాతవార్త:

నేలకొండపల్లి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం నందు శవపరీక్షలు నిర్వహించేందుకు నూతనంగా పోస్టుమార్టం గది (శవాగారం)ని హస్పిటల్ వైద్య అధికారులు సిద్ధం చేసారు. త్వరలో ప్రారంభించనున్న ఈ పోస్టుమార్టం గది నందు ఇక పై శవపరీక్షలు ఇక్కడే నిర్వహించనున్నారు. నేలకొండపల్లి, కూసుమంచి, ముదిగొండ మండలాలలో జరిగే రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్య, సాధారణ మరణాలు ఇతరత్రా కేసులకు సంభందించి ఇక్కడి హస్పిటల్ లోని శవాగారంలో వైద్యులు శవపరీక్షలు నిర్వహించనున్నారు. ఇటీవల జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్ ఇక్కడి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేం ద్రంను సందర్శించి హస్పిటల్ సమస్యలను గురించి ఆడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మించిన పోస్టుమార్టం గదిని పరిశీలించిన కలక్టర్ ఇక్కడనే శవపరీక్షలు జరిపే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా వైద్యశాఖ అధికారులను ఆధేశించారు. దీంతో జిల్లా ప్రధాన ఆసుపత్రి నుంచి శవపరీక్షలకు అవసరమైన సామాగ్రిని, డివ్యూటేషన్ పై వైద్యులను ఇక్కడి హస్పిటల్‌కు పంపనున్నట్లు హస్పిటల్ వర్గాలు తెలిపారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ వి‌పి గౌతమ్

ఖమ్మం, జనవరి 17, ప్రభాతవార్త ఃగ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేసి 1'1'2020నాటికి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరుగా నమోదు అయ్యేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ వి‌పి గౌతమ్ బుధవారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓటరు నమోదుపై రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, ఏఈఆర్‌వోలతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జరగబోవు ఉప ఎన్నికకు సంబందించి ఓటరు జాబితా రూపొందించాల్సి ఉన్నందున ఎన్నిక నిర్వహణకు తాజా ఎలక్ట్రోరోల్ రూపకల్పనకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అదికారి షెడ్యూల్ విడుదల చేశారన్నారు. ఇట్టి షెడ్యూల్ మేరకు 30డిసెంబర్, 2023న పబ్లిక్ నోటీస్ జారీకాగా, 6 ఫిబ్రవరి 2024వరకు ఫారం -18ద్వారా ధరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు. 24 ఫిబ్రవరి 2024న డ్రాఫ్ట్ ఎలక్ట్రోరల్ ప్రచురణ, 24 ఫిబ్రవరి 2025 నుండి 14మార్చి, 2024వరకు అభ్యంతరాల స్వీకరణ, 29 మార్చి 2024వరకు అభ్యంతరాల పరిష్కారం, 4 ఏప్రిల్ 2024న తుది ఎలక్ట్రోరల్ ప్రచురణ ఉంటుందన్నారు. అర్హత తేదీ 1

నవంబర్, 2023కు కనీసం 3సంవత్సరాలకు ముందు గ్రాడ్యుయేషన్, తత్సమాన అర్హత పూర్తి చేసి ఉండాలన్నారు. ప్రస్తుతం గ్రాడ్యుయేట్‌గా నమోదైన వారు క్రొత్తగా నమోదై వారు అందరూ ఇప్పుడు తాజాగా నమోదు కావాలన్నారు. దరఖాస్తు ఫారం -18ద్వారా మాన్యువల్‌గాను, వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో గాని నమోదు చేసుకోవచ్చని ఆయన అన్నారు. నమోదుకు ధరఖాస్తుతో పాటు గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత దృవీకరణ త్రపి గెజిటెడ్ అధికారితో అటెస్టెడ్ చేయించాలని, ఫోటోగ్రాస్ అసెంబ్లీ నియోజకవర్గ ఎంపిక కార్డు ప్రతి జత చేయాలన్నారు. ఓటరు నమోదు ధరఖాస్తులతో సమర్పించిన సర్టిఫికెట్లను క్షుణ్ణంగా పరిశీలించి వారి వారి స్థాయిలో అప్రూవ్ చేయాలన్నారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ప్రతి ఒక్కరు ఎలక్ట్రోరల్‌లో నమోదు అయ్యేలా ఓటరు నమోదు శాతం పెంపొందించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి స్థాయిలో చేపట్టవల్సిన ప్రక్రియను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి

సత్యప్రసాద్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్, ఖమ్మం, కల్లూరు రెవిన్యూ డివిజన్ అధికారులు గణేష్, అశోక్ చక్రవర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, జిల్లా పంచాయితీ అధికారి హరికిషన్, జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర్‌శర్మ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వివి అప్పారావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి డా॥ బి మాలతి, జిల్లా గ్రామీణాభివృద్ది అధికారి విద్యాచందన, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాంబాబు, మాస్టర్ ట్రైనర్ శైలెందర్, తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్‌లు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

ఏజెన్సీలో క్రీడాకారులకు సహాయ,సహకారాలు అందిస్తా

-క్రికెట్ పోటీలను ప్రారంభించిన భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఏజెన్సీలోని క్రీడా కారులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, యువత క్రీడల్లో రాణించాలని భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు అన్నారు. దుమ్ముగూడెం యూత్ ఆధ్వర్యంలో బుధవారం దుమ్ముగూడెం ప్రీమియర్ లీగ్ -2 క్రీడా పోటీలను ములకపాడు పీహెచ్‌సీ ప్రక్కనే ఉన్న క్రీడామైదానంలో బుధవారం ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ .. ఏజెన్సీలోని యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, స్నేహభావాన్ని పెంపొదిస్తాయని, దుమ్ముగూడెం మండలంలో యువత కోసం మంచి క్రీడా మైదానం నిర్మాణం జరుగుతుందని ఆయన అన్నారు. యువత క్రీడల్లో రాణించి మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎదగాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గానికి నూతనంగా ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఆయనకు నిర్వహకులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నెం సత్యనారాయణమూర్తి, కణితి రాముడు, రావులపల్లి రాంప్రసాద్, మట్టా శివాజీ, సోడి జ్యోతి, మిడియం జయ, దుమ్ముగూడెం ఎస్సై కేశవరావు, దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి, నిర్వహణ కమిటీ సభ్యులు తెల్లం హరికృష్ణ, హేమంత్, నాగేశ్వరరావు, నేతాజీ, ప్రవీణ్, రఘు, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

శెట్టి కుటుంబాన్ని పరామర్శించిన పొంగులేటి

ప్రభాతవార్త ఖమ్మం, జనవరి 17:ఖమ్మం నగరానికి చెందిన జిల్లా కాంగ్రెస్ ప్రముఖ నాయకుడు శెట్టి రంగారావు సోదరుడు శెట్టి సుధాకర్ అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాన్ని రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం సాయంత్రం పరామర్శించారు. రాపర్తి నగర్ సమీపంలోని బిసి కాలనీలో నివసిస్తున్న శెట్టి రంగారావు, నివాసానికి వెళ్లిన పొంగులేటి తన అనుచరులతో కలిసి సుధాకర్ మృతికి దారితీసిన కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన నివాసంలో కుటుంబ సభ్యులను ఓదార్చి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని అధైర్యపడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట వివిధ పార్టీల జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ, మద్దినేని స్వర్ణకుమారి, సింగు నరసింహారావు, పోటు కళావతి కనిశెట్టి నరసయ్య, సోమిరెడ్డి వెంకటరెడ్డి, కూరాకుల గోపి, భీంరెడ్డి, కందుల శంకర్, వాలబోయిన వెంకటేశ్వర్లు, కొప్పుల చంద్రశేఖర్, నల్లమల వేణు, తమ్మినేని నవీన్, పిన్ని సత్యనారాయణ, పొదిల శ్రీను, హనుమారెడ్డి, బోడ వీరయ్య, నూకల నరేష్‌రెడ్డి, సముద్రాల, శ్రీనివాసరావు, కీర్ల కోటేశ్వరరావు, అల్లం శ్రీనివాసరెడ్డి, సుంకిరెడ్డి శేఖర్‌రెడ్డి, శెట్టి సత్యావతి, గట్టు స్వజిత, ఉల్లి లక్ష్మీభార్గవి, మాటేటి రవి, కల్పన, శ్రీదేవి పాల్గొన్నారు

జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్టీవో

ఖమ్మం,జనవరి 17,

ప్రభాతవార్త ఃఇటీవలే జిల్లాకు బదిలీపై వచ్చిన జిల్లా రవానా శాఖాధికారి మహ్మద్ గౌస్‌పాషా బుదవారం నూతన కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ వి‌పి గౌతమ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 14వరకు నిర్వహించనున్న రోడ్డు భద్రత మాసోత్సవాల గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ ఎక్కువ జనసమూహం ఉండే ప్రదేశాలలో కళాశాలల వద్ద ప్రదర్శించే విధంగా చూడాలని రవాణా శాఖాధికారులకు సూచించారు. మోటార్ వెహికల్ ఇన్సిపెక్టర్ వరప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.